
దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

Circulated Telangana & Andhra Pradesh States

సంపుటి : 24 | సంచిక : 108 | ది.26-6-2025 | విజయవాడ | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/-


## సింగయ్య మృతి కేసులో జగన్ క్వాష్ పిటిషన్

**అమరావతి,జూన్ 25 (వార్తాప్రభ) :** మాజీ సీఎం జగన్ సహా పలువురు వైసీపీ నేతలు హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. జగన్ రెంటపాళ్ల పర్యటనలో సింగయ్య అనే వ్యక్తి మృతిచెందిన విషయం తెలిసిందే. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. జగన్‌తో పాటు ఆయన కారు డ్రైవర్ రమణారెడ్డి, పీఏ నాగేశ్వర్‌రెడ్డి, వైకాపా నేతలు వైవీ సుబ్బారెడ్డి, పేర్ని నాని, విడదల రజనిని నిందితులుగా చేర్చారు. ఈ నేపథ్యంలో వారంతా హైకోర్టులో క్వాష్ పిటిషన్ వేశారు. దీనిపై గురువారం విచారణ చేపడతామని ఉన్నత న్యాయస్థానం తెలిపింది.

## విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలి...

● జిల్లాల్లోని ఐఏఎస్ అధికారులు వారానికి రెండు పాఠశాలలను సందర్శించాలి.. ● పాఠశాలల్లో అవసరమైన మేర నూతన గదులు నిర్మించాలి... ● పాఠశాలల్లో సోలార్ కిచెన్లు ఏర్పాటు చేయాలి ● పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి ఒక్కరూ ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలి ● విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జూన్ 25 (వార్తాప్రభ) :** తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో 48 వేల మంది చేరారని అధికారులు సీఎంకు వివరించారు. పెరిగిన విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీకి సంబంధించి గ్యాస్, కట్టెల పొయ్యిల బాధల నుంచి మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు విముక్తి కల్పించాలని... సోలార్ కిచెన్లు ఏర్పాటుపై తక్షణమే దృష్టి సారించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు తెలియజేశారు. పదో తరగతిలో ఉత్తీర్ణులవుతున్న విద్యార్థుల సంఖ్యకు, ఇంటర్మీడియట్‌లో నమోదు అవుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య వ్యత్యాసం ఎక్కువ ఉండడంపై ముఖ్యమంత్రి అధికారులను ప్రశ్నించారు. పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా కచ్చితంగా ఇంటర్మీడియట్‌లో చేరేలా చూడాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ అనంతరం జీవనోపాధికి అవసరమైన స్కిల్ కోర్సుల్లో శిక్షణ పొందవచ్చని.. తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. సమావేశంలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ ఏ.శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి ఎం.హరిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతి అంశాలపై ప్రధానమంత్రి వీడియో సమావేశం



**అమరావతి,జూన్ 25 (వార్తాప్రభ) :** ఆధార్ సంబంధిత ఫిర్యాదులు, ఆయుష్మాన్ భారత్ హెల్తు ఇన్ఫ్రాస్ట్రక్చర్ మిషన్(పియం-అభియాన్), 5th స్ట్రీమ్ అల్యూమినియ రిఫైనరీ విస్తరణ ప్రాజెక్టు తదితర ప్రగతి అంశాలపై బుధవారం ఢిల్లీ నుండి ప్రధాన మంత్రి నరేంద్ర మోడి కేబినెట్ కార్యదర్శి డా.టివి సోమనాధన్ తో కలిసి వివిధ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధాని నరేంద్ర మోడి మాట్లాడుతూ వివిధ ప్రగతి ప్రాజెక్టులు, పధకాలను సకాలంలో పూర్తి చేసేందుకు అన్ని రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన సూచించారు. అనంతరం ఆయా రాష్ట్రాల సిఎస్ లతో పలు ప్రాజెక్టులు,పధకాల ప్రగతిని సమీక్షించారు. ఈసమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్,వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి యం.టి.కృష్ణబాబు,టిఆర్అండ్బి ముఖ్య కాంతిలాల్ దండే,ఇఎఫ్ఎస్టి ప్రత్యేక కార్యదర్శి ఎస్.శ్రీ సర్వానందన్ తదితర అధికారులు పాల్గొన్నారు.

### రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కండి...

# మీరూ అభివృద్ధి చెందండి

● ధనికులు-పేదల మధ్య అసమానతలు తొలగించడమే లక్ష్యం

ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



**అమరావతి,జూన్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల్లో పెట్టుబడులు పెడితే ఎక్కువ ప్రొత్సాహకాలిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో చంద్రబాబు కీలకోపన్యాసం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులకున్న అవకాశాలను ఫిక్కి ప్రతినిధులకు.. సమావేశానికి హాజరైన వివిధ కంపెనీలకు చెందిన యాజమాన్యాలకు సీఎం వివరించారు. అలాగే ప్రభుత్వ ప్రాధాన్యతలు ఏయే రంగాలపై ఉన్నాయనే విషయాన్ని కూడా పెట్టుబడిదారుల దృష్టికి తీసుకెళ్లారు. పాలసీ మేకర్‌గా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందివ్వడమే తన బాధ్యత అని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పేదలకు-ధనవంతులకు మధ్య అంతరాలను తగ్గించాలంటూ చంద్రబాబు భావోద్వేగంగా ప్రసంగించారు. గత ఐదేళ్ల పాలనను పెట్టుబడిదారులు మరిచిపోవాలని.. ఆ భూతం మళ్లీ రాదని.. పెట్టుబడిదారులకు ఎటువంటి భయాలు లేకుండా రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టుకోవచ్చని భరోసానిచ్చారు. పెట్టుబడులు మొదలుకుని.. రాజకీయాల వరకు.. చరిత్ర మొదలుకుని.. భవిష్యత్తు అంచనాల వరకు ఇలా వివిధ అంశాలపై చంద్రబాబు తన అంతరంగాన్ని పారిశ్రామిక వేత్తలకు వివరించారు.

**ఒకప్పుడు ఐటీతో అభివృద్ధి-ఇప్పుడు డేటాతో సంపద..** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సీఎంగా ఉన్నప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకుని ఐటీని ప్రమోట్ చేశానని.. ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్, ఏఐ వంటి రంగాలపై ఫోకస్ పెట్టానని సీఎం చంద్రబాబు వివరించారు. మారిన కాలంలో డేటాతో సంపద సృష్టి అనేది కీలకమైందంటూ.. ఈ రంగాలపై ప్రభుత్వం ఎలాంటి విధానాలు అవలంభిస్తుందో చంద్రబాబు వివరించారు. "టెక్నాలజీ రివల్యూషన్‌ను అందిపుచ్చుకున్నాం. టెక్నాలజీ ద్వారా అభివృద్ధి సాధించవచ్చని నాడే భావించాం.. మైక్రో సాఫ్ట్ వంటి ప్రముఖ కంపెనీలను తెచ్చాం. గతంలో ఐటీ కేంద్రంగా అభివృద్ధి ఆలోచనలు చేసేవాళ్లం.. ఇప్పుడు క్వాంటం వ్యాలీ మీద ఫోకస్ పెడుతున్నాం. సమాచారమనేది అతి పెద్ద ఆస్తిగా మారుతున్న ఈ కాలంలో క్వాంటమ్ కంప్యూటింగ్ రాబోయే రోజుల్లో అత్యంత కీలకంగా మారనుంది. టెక్నాలజీ ద్వారా సామాన్యునికి కూడా సేవలు అందించడంతోపాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు. టెక్నాలజీతో నేరాలను కట్టడి చేయవచ్చు.. డ్రోన్లతో పోలీస్ పెట్రోలింగ్ చేయవచ్చు. ఎక్కువమందితో చేసే పనిని ఒక్క డ్రోనుతో చేయవచ్చు. మన ఆరోగ్యం ఎలా ఉందో కూడా ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి టెక్నాలజీని ఉపయోగించుకోవచ్చు. టెక్నాలజీ ద్వారా మన ఆరోగ్యాన్ని పర్యవేక్షించుకుంటూ ఉంటే.. ఆస్పత్రి ఖర్చులు కూడా తగ్గుతాయి. ఇవాళ్టి రోజుల్లో ఆస్పత్రుల్లో చేరితే బోలెడంత ఖర్చు అవుతుంది. కొన్ని ఆస్పత్రులను ఫైవ్ స్టార్ హోటళ్ల మాదిరిగా తీర్చిదిద్దుతున్నారు. ఆరోగ్యం బాగుంటే.. అసలు ఆస్పత్రులకు వెళ్లాల్సిన పరిస్థితే రాదు.. దీని కోసం టెక్నాలజీని వినియోగించుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజారోగ్యం విషయంలో బిల్ గేట్స్ ఫౌండేషనుతో కలిసి పని చేస్తున్నాం. ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించేందుకు టెక్నాలజీని ఎలా వినియోగించుకోవాలనే అంశంపై కసరత్తు చేస్తున్నాం. ఈ విషయంలో ఏపీని మోడల్ రాష్ట్రంగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. నవంబర్ నాటికి పూర్తి స్థాయిలో ఆధార్ అథంటికేషన్ చేపడుతున్నాం. రాష్ట్రంలో అన్ని కుటుంబాల యూనిట్లుగా తీసుకుని జీయో ట్యాగింగ్ చేస్తున్నాం. ప్రకృతి విపత్తులు వచ్చినప్పుడు సేవలందించడానికి ఈ జీయో ట్యాగింగ్ ఉపయోగపడుతుంది. డేటా లింక్ చేస్తున్నాం. దాదాపు 50 అంశాల కు సంబంధించిన విషయాల్లో డేటాను పూర్తి స్థాయిలో అందుబాటులోకి ఉంచుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. ఆ మేరకు రియల్ టైంలో సేవలు.. నిర్ణయాలు తీసుకునేందుకు ఉపయోగకరంగా ఉంటుంది టెక్నాలజీని వినియోగించుకుని ఏడాది కాలంలో ఆన్ లైన్ సేవలు అందిస్తున్నాం. వాట్సాప్ గవర్నెన్సును అందుబాటులోకి తెచ్చాం. 503 సేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. ఆగస్టు 15నాటికి 703 సేవలను పూర్తిగా అందించేస్తాం." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**సమాజం నుంచి తీసుకున్నారు... సాయం చేయండి...** ఆర్థిక అసమానతలు తొలగించేందుకు పారిశ్రామికవేత్తలు.. ధనవంతులు ముందుకు రావాలంటూ ముఖ్య మంత్రి పిలుపునిచ్చారు. "మిలియన్, ట్రిలియన్ డాలర్ల ఆస్తిపరులు ఓవైపు... పూట గడవని పేదవాడు మరోవైపు అన్నట్టుగా ఉన్న అసమానతలు తొలిగేలా పని చేస్తున్నాం. సంపన్నులు సమాజానికి సేవ చేసే సమయమిది. సమాజం నుంచి ఎంతో తీసుకుని.. అభివృద్ధి చెందారు.. ఇప్పుడు పేదలకు సేవ చేయాల్సిన సమయం వచ్చింది. సమా జంలో ఆర్థిక అసమానతలు పోయేలా చేయడమే మా ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత. ఒకే సమాజంలో మిలియన్ డాలర్ల ఆస్తిపరులు.. పూటకు అన్నం దొరకని నిర్భాగ్యులు ఉన్నారు. ఈ అసమానతలను తగ్గించేందుకు ప్రభుత్వం వారధిలా వ్యవహరిస్తోంది. అసమానతలను రూపుమాపేందుకు ప్రభుత్వం పీ-4 విధానాన్ని ప్రమోట్ చేస్తోంది. దీనికి పారిశ్రామిక వేత్తలంతా సహకరించాలి." అని ముఖ్యమంత్రి పిలుపిచ్చారు.

**డిజిటల్ కరెన్సీ రావాలి..** పారిశ్రామిక వేత్తల సదస్సులో ఎన్నికల్లో డబ్బు ప్రభావం మీద చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "డిజిటల్ కరెన్సీపై నేనే నివేదిక ఇచ్చాను. 500 నోట్లు రద్దు చేయాలని కోరుతున్నా. దక్షిణాది రాష్ట్రాల్లో ఎన్నికల్లో డబ్బులు పంపిణీ ఎక్కువగా ఉంది. రాజకీయాలు కలుషితం అవుతున్నాయి.. దీంతో అన్ని వ్యవస్థలు కలుషితం అవుతున్నాయి. కేవలం 100, 200 నోట్లే ఉండాలి. అప్పుడు ఎన్నికల్లో డబ్బు ప్రభావం తగ్గేందుకు అవకాశం ఉంటుంది. పెట్టుబడిదారులకు గత ప్రభుత్వ పాలన చేదు అనుభవం. ఆ ఐదేళ్ల గురించి ఆలోచన వద్దు. ఏపీకి నేను తీసుకొచ్చిన బ్రాండును గత ప్రభుత్వం ధ్వంసం చేసింది. వాళ్లు వస్తే.. మా పరిస్థితి ఏంటని కొంత మంది అడుగుతున్నారు.

### పెట్టుబడులు రావాలి... పేదరికం పోవాలి...

రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా అవకాశాలు ఉన్నాయని ఫిక్కి జాతీయ కార్యవర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబా బు వివరించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "రాష్ట్ర సమగ్రాభివృద్ధి దిశగా ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా పని చేస్తోంది. ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలకు పెట్టుబడులు వచ్చేలా పాలసీలు తెస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పే కంపెనీలకు ఎక్కువ ప్రోత్సాహకాలు ఇస్తాం. ఉత్తరాంధ్ర, రాయలసీమల్లో పెట్టుబడులు పెట్టండి. రాయలసీమ ప్రాంతం గ్రీన్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్స్, డిఫెన్స్, హైటెక్ ఇండస్ట్రీస్, ఏరో స్పేస్ రంగాలకు అనువుగా ఉంటుంది. ఉత్తరాంధ్ర జిల్లాలకు గూగుల్ వంటి సంస్థలు రానున్నాయి. అలాగే విశాఖ కేంద్రంగా సీ కేబుల్ వేయను న్నారు. సింగపూర్-విశాఖకు సీ-కేబుల్ వేస్తున్నారు. ఇక ఈ ప్రాంతంలో కెమికల్, ఫార్మా, టూరిజం, స్టీల్ కంపెనీలు పెట్టుబడులు పెట్టడానికి అనువుగా ఉంటుంది. గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలకు అవకాశం ఉంటుంది. అమరా వతి, ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో ఏఐ, క్వాంటం వ్యాలీ.. ఇన్నోవేషన్స్ వంటి అంశాల పై ఫోకస్ పెడుతున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీకు అనువైన ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టండి. రాష్ట్రాన్ని ఆర్థికంగా అభివృద్ధి చేయండి.. మీరు అభివృద్ధి చెందండి. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రభుత్వానికి సంపద సృష్టి మీ ద్వారా జరగుతుంది. ఆ సంపదను పేదలకు సంక్షేమ రూపంలో అందిస్తాం. ప్రభుత్వాధినేతగా పేదరికం లేని సమాజాన్ని భావితరాలకు అందించడం నా ముందున్న ఏకైక లక్ష్యం." అని చంద్రబాబు అన్నారు.


## యువనేత కాగితకు జన్మదిన శుభాకాంక్షలు




సంవత్సర కాలంలోనే ప్రజల మన్ననలు పొందిన యువ శాసనసభ్యులు అందరికీ తలలో నాలుకలా మెలుగుతున్న అందరివాడు చిరునవ్వుల రారాజు

శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారికి జన్మదిన శుభాకాంక్షలు

| | | | | |
|---|---|---|---|---|
| అర్జా వెంకట నగేష్<br>జెడ్పిటిసి | శలపాటి వీరప్రసాద్<br>మండల టిడిపి అధ్యక్షుడు | శీరం ప్రసాద్<br>టిడిపి మండల ప్రధాన కార్యదర్శి | కారుపర్తి శ్రీనివాసరావు<br>మాజీ సర్పంచ్ పోలవరం, గూడూరు మండలం | ఆత్మూరి వెంకటేశ్వరరావు<br>నీటి సంఘం అధ్యక్షుడు పెనుమల్లి |
| గూడవల్లి భద్రాచలం<br>నీటి సంఘం అధ్యక్షుడు చోడవరం | సమ్మెట శివరామ ప్రసాద్ (రాంబాబు)<br>టిడిపి అధ్యక్షుడు నేలకొండపల్లి | యరగాని వీరరాఘవులు<br>టీడిపి నాయకుడు దిరిశవల్లి | పామర్తి చిన్ని<br>మాజీ సర్పంచ్ నందిగామ | చింతల వెంకటరత్నం<br>టిడిపి నాయకుడు పెనుమల్లి |
| అంకెం వీర వెంకటేశ్వరరావు<br>టిడిపి అధ్యక్షుడు పెనుమల్లి | కాగిత లక్ష్మయ్య<br>మాజీ బ్యాంక్ ప్రెసిడెంట్, చిన పుల్లపాడు | అనగాని అంకాలరావు<br>టిడిపి నాయకుడు, నందిగామ | జన్ను ప్రసాద్‌రావు<br>టీడీపీ నాయకుడు,నందిగామ | బొర్రా నాగేశ్వరరావు<br>కాంట్రాక్టర్, గుడ్లవల్లేరు |
| కాగిత రవి<br>టిడిపి కార్యదర్శి, కూడూరు | పరసా హరీష్<br>టీడీపీ అధ్యక్షుడు, నడుపూరు | కన్నెపాటి సాయికిరణ్<br>టిడిపి అధ్యక్షుడు, నడుపూరు | క్రోవి వాయునందనరావు<br>మాజీ సర్పంచ్, ముచ్చర్ల | యరగాని లక్ష్మణరావు<br>మాజీ ఎంపీటీసీ,నందిగామ |
| చందన నారాయణరావు<br>జయలక్ష్మి సొసైటీ మాజీ అధ్యక్షుడు, పెడన | పడమట గంటయ్య<br>గ్రామ టిడిపి అధ్యక్షుడు,పుల్లపాడు | పరసా రాంబాబు<br>మాజీ సర్పంచ్ నందమూరు | పరసా నాగరాజు<br>నీటి సంఘం అధ్యక్షుడు, నందమూరు | కట్టా సురేంద్ర<br>టిడిపి నాయకుడు, నందమూరు |
| ఊచా జ్వాలా బాబు<br>టీడీపీ అధ్యక్షుడు చోడవరం | మట్టా వెంకటేశ్వరరావు<br>టీడీపీ అధ్యక్షుడు గౌడపాలెం జింజేరు | అంకెం పైడేశ్వర రావు<br>టిడిపి అధ్యక్షుడు చేవేంద్ర | గంధం గోపాలకృష్ణ<br>టిడిపి అధ్యక్షుడు,ఉరివి | కాగిత నాగబాబు<br>మాజీ సర్పంచ్ కొప్పెర్ల |
| గాజుల భార్గవ్ నాగసాయి<br>టీడీపీ అధ్యక్షుడు, కమలాపురం | పడవల పైడేశ్వరావు<br>భాస్కరి విలాస్ పెడన | అంబటి గణేష్<br>టీడీపీ అధ్యక్షుడు ,జింజేరు | కొణతం శివరామ కృష్ణ<br>టీడీపీ నాయకుడు,కొంగంచెర్ల | పరసా సూర్యనారాయణ<br>మాజీ కౌన్సిలర్, పెడన |
| బెజవాడ నాగరాజు<br>మాజీ కౌన్సిలర్ పెడన | పలగానిసుబ్రహ్మణ్యం( సిద్ధూ)<br>ఆర్ వి పల్లి, గూడూరు మండలం | జన్ను ప్రసాద్<br>టీడీపీ నాయకుడు,గూడూరు మండలం సూరదాయి పేట | అబ్దుల్ అజీమ్<br>టీడీపీ నాయకుడు, 4 వ వార్డ్ పెడన | అబ్దుల్ ఖదీర్<br>టీడీపీ నాయకుడు,పెడన |


## కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

● ఆరోగ్య తెలంగాణను నిర్మిస్తాం ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు



**హైదరాబాద్,జూన్ 25 (వార్తాప్రభ) :** పెద్ద ఎత్తున ఉపాధి, ఆదాయాన్ని సృష్టించే కుటీర పరిశ్రమలను రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. చేతివృత్తులు, కళాకారుల ఉత్పత్తులు సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతాయి అన్నారు. చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈనెల 25 నుంచి 29 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, హైదరాబాద్ నగరానికి చెందిన వారే కాకుండా ఇతర జిల్లాల నుంచి కుటీర పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల ప్రదర్శన జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ ప్రదర్శనను తిలకించి నచ్చిన వస్తువులు, పర్యావరణ హితమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతి వృత్తుల వారికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం సూచించారు. బిసి కార్పొరేషన్ల పై ప్రత్యేక దృష్టి సారించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు మేదరి వారు తయా రు చేసిన వెదురు వస్తువులు పూసల వారి సామగ్రి అదే విధంగా పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు గౌడ అన్నలతో ఏర్పాటుచేసిన నీరా ఉత్పత్తులు, వారు తయారు చేసిన వస్తువులను డిప్యూటీ సీఎం ఆసాంతం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెస్త సోదరులచే ఏర్పాటుచేసిన చేపల వంటకాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కలిసి డిప్యూటీ సీఎం ఆరగించారు.

### దస్తావేజులు పోయినవి

**ఎన్‌టిఆర్ జిల్లా, విజయవాడ వన్‌టౌన్, పల్లివీధి, డోరు నెం.11-36-8 కాపురస్తుడు గుండు రంగారావు గారి కుమారుడు గుండు కళ్యాణ్ అను నేను విజయవాడ నుండి గుంటూరుకు ఇల్లు మారే సందర్భములో నా నాన్నగారికి చెందిన విజయవాడ సబ్‌రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిస్ట్రేషన్ కాబడిన నెం.2027/1955 విక్రయ దస్తావేజు, 45/1966 వీలునామా ఒరిజినల్ (రెండు) దస్తావేజులు మరికొన్ని కాగితములు కలిగిన కవర్ పోయినది. వెంటనే పరిసర ప్రాంతములో వెతకగా ఎక్కడా కనపడలేదు. కావున ఎవరికైనా దస్తావేజులు కనపడిన యెడల నాకు తెలియపరచినచో తగిన పారితోషికం అందజేయబడును. వాటిని ఎవ్వరైనా దుర్వినియోగ పరచినచో చట్టప్రకారం చర్యలు తీసుకొందునని, సదరు దస్తావేజులను ఎవరికినీ తాకట్టు పెట్టుటగానీ, అన్యాక్రాంతములు చేయుటగానీ జరిగియుండలేదని యిందుమూలముగా తెలియజేయుచున్నాను.**

**సెల్ నెం.9986944439**

# ఖాతాదారులకు మెరుగైన సేవలో కాకినాడ టౌన్ బ్యాంక్

● ఈ ఏడాది మార్చి 31కి 15.64 కోట్ల నికర లాభం ● 2వేల కోట్ల డిపాజిట్లు సేకరణ లక్ష్యం ● బ్యాంక్ చైర్మన్ రవీంద్ర వెల్లడి



**కాకినాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** ఖాతాదారులకు మరిన్ని మెరుగైన సేవలను ది కాకినాడ కో- ఆపరేటివ్ టౌన్ బ్యాంకు లిమిటెడ్ అందిస్తోందని ఈ ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 15.64 కోట్ల రూపాయలు నికర లాభం ఆర్జించిందని టౌన్ బ్యాంక్ చైర్మన్ చిట్టూరి రవీంద్ర తెలిపారు. రాష్ట్రంలో ఉన్న కోఆపరేటివ్ బ్యాంకుల్లో 46 బ్రాంచీలలో 1860 కోట్ల టర్నోవర్తో రెండవ స్థానంలో ఉందని వెల్లడించారు. బుధవారం టౌన్ బ్యాంక్ విలేకరులతో సమావేశం కాకినాడలోని జయా రెసిడెన్సి హోటల్లో జరిగింది. బ్యాంక్ 46వ వార్షిక ఆదాయం వివరాలకు సంబంధించి రవీంద్ర విలేకరులకు వెల్లడించారు. ఈ ఏడాది మార్చి 31కి 1110.40 కోట్ల డిపాజిట్లు, 750.16 కోట్లు రుణాలు ఉన్నట్లు చెప్పారు. మార్చి 31 నాటికి 54 వేల 243 మంది సభ్యుల 29.37 కోట్లు వాటా ధనం కలిగి ఉందని అలాగే బ్యాంకుకు 184.56 కోట్లు సొంత నిధులు ఉన్నాయన్నారు. ఈ ఏడాది సభ్యులకు 12 శాతం డివిడెంట్ ఇచ్చేందుకు పాలకవర్గం ఆమోదించిందని చెప్పారు. బ్యాంకు గతంలో లాగానే ఈ ఏడాది కూడా ఏ గ్రేడ్ సాధించి ముందంజలో ఉందన్నారు. బ్యాంకు డిపాజిట్లు 1000 కోట్లు దాటడంతో రిజర్వ్ బ్యాంక్ టౌన్ బ్యాంకును టైర్ త్రీ స్థాయి బ్యాంకుగా గుర్తించిందని ఇది విశాఖ కోఆపరేటివ్ బ్యాంక్ తర్వాత స్థానంలో ఉందన్నారు. రెండువేల కోట్ల డిపాజిట్ల సేకరణ లక్ష్యంగా బ్యాంకు పాలకవర్గం ముందుకు సాగుతోందని రవీంద్ర వెల్లడించారు. ఖాతాదారులకు మేలైన సేవలు అందించి వారి మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. ఇంకా బ్యాంకు పురోగతిపై ఆయన వివరించారు. టౌన్ బ్యాంకులో ఫోన్ పే, గూగుల్ పే, మొబైల్ బ్యాంకింగ్, ఎస్ఎంఎస్ సౌకర్యాన్ని ఏర్పాటు చేశామని చెప్పారు. ప్రస్తుతం బ్యాంకు ఎనిమిది ఏటీఎంలు, ఒక క్యాష్ డిపాజిట్ మిషన్ ఏర్పాటు చేయగా ఆరు సొంత భవనాలు కలిగి ఉన్నాయన్నారు. నిర్వహణలో లేని ఖాతాల సొమ్మును గత ఏడాది మార్చి 31వ తేదీ నాటికి 2.54 కోట్ల రూపాయలను రిజర్వ్ బ్యాంకు ఖాతాకు పంపించినట్లు చెప్పారు. ఒకవేళ ఎవరైనా ఖాతాదారులు తమ ఖాతా సొమ్మును వాపస్ చేయమని కోరితే వారి గుర్తింపును పరిశీలించి నిర్ణీత దరఖాస్తు ఆధారంగా ముందస్తుగా బ్యాంకు చెల్లింపులు చేసి ఆ మొత్తానికి తగిన ఆధారాలతో రిజర్వ్ బ్యాంక్ నుండి క్లైమ్ చేసుకుంటామని తెలిపారు. నిర్వహణలో లేని ఖాతాలను పునరుద్ధరించేందుకు తగిన ఆధారాలను తీసుకుంటామని చెప్పారు. బ్యాంకు నుండి ఏడాదికి పౌరులకు 50 వేలు, సీనియర్ సిటిజనులలో లక్ష రూపాయలు వడ్డీ తీసుకునే వారికి పన్ను మినహాయించాలని ఉన్నా వీరు 15జి లేదా 15హెచ్ ఫారాలను అందించి పొందాలన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం గత బడ్జెట్లో ఈ మినహాయింపు పొందేందుకు వ్యక్తులు ఫోన్ నెంబర్లతో పాటు ఆధార్ కార్డు అనుసంధానం తప్పనిసరని నిబంధనను విధించిందని అందువల్ల ఫోన్ నెంబర్, ఆధార్ అనుసంధానం బ్యాంకు ఖాతాకు చేసుకోవాలని సూచించారు. పది, ఇంటర్ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానం పొందిన వారికి ప్రోత్సహించే నిమిత్తం వారికి బ్యాంకు ద్వారా నగదును అందించామని, అలాగే గతంలో కోవిడ్, గతేడాది విజయవాడ ముంపునకు గురైనప్పుడు ఆర్థిక సహాయం అందించినట్లు రవీంద్ర చెప్పారు. 15 లక్షల వరకు బంగారు ఆభరణాల పైన అలాగే వ్యక్తిగతంగా రెండు కోట్లు, గ్రూపుగా మూడు కోట్ల రూపాయల రుణాలను నిబంధనలకు లోబడి ఇస్తామని రవీంద్ర చెప్పారు. కాకినాడ రామారావు పేటలోని ప్రధాన కార్యాలయంలో రెండో ఫ్లోర్ నిర్మాణం జరిగిందని అక్కడ ఖాతాదారుల సౌకర్యార్థం లాకర్ల ప్లాజా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. కొత్తగా పెద్దాపురం, పిఠాపురం, అనకాపల్లిలలో టౌన్ బ్యాంక్ బ్రాంచ్లు చేయనున్నట్లు చెప్పారు. ఖాతాదారులకు సుమారు 45 ఏళ్ల నుండి టౌన్ బ్యాంక్ రకరకాల సేవలందిస్తూ వారి మన్ననలను పొందుతుందని చైర్మన్ రవీంద్ర చెప్పారు. సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని ఖాతాదారులకు వచ్చిన ఓటీపీ, కార్డు పిన్ నెంబర్ గాని బ్యాంక్ నుండి ఎవరు ఫోన్ చేసి అడిగినా ఆ నెంబర్లు చెప్పవద్దని రవీంద్ర సూచించారు. ఈ సమావేశంలో బ్యాంకు వైస్ చైర్మన్ తోట మెహర్ సీతారామ సుధీర్, డైరెక్టర్లు సత్తి రామారెడ్డి, రిమ్మలపూడి ధర్మేంద్ర, కంటిపూడి సత్యనారాయణ, అయ్యగారి వెంకటేష్, ఎండి సుధీర్ కుమార్ సీఈవో సి సుగుణ రావు, బోర్డు మేనేజ్మెంట్ సభ్యులు నల్లమిల్లి జనార్ధన రెడ్డి, బ్యాంకు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించవచ్చు-కె సిహెచ్ సూరిబాబు



**జి.కొండూరు,జూన్ 25 (వార్తాప్రభ) :** ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించవచ్చు అని మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్.సూరిబాబు అన్నారు.జి.కొండూరు మండలం చెవుటూరు గ్రామ శివారులోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో ప్రీమాన్ సూన్ డ్రై సోయింగ్ పద్ధతి (CPMDS) ద్వారా సాగుచేసిన చిరు ధాన్యాల పంటను బుధవారం వ్యవసాయ అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిక చేసిన పొలంలో 30 రకాల విత్తనాలు చిరు ధాన్యాలు 55 రోజుల క్రితం చల్లడం జరిగిందని, వీటిలో ఆకు కూరలు గొంగూర వేసినట్లు తెలిపారు.పంట కోత ప్రయోగం (5ఐ5) చేయటం ద్వారా 47.706 కిలోల పశు గ్రాసం, పచ్చిరొట్ట రావడం జరిగిందని ఏవో పేర్కొన్నారు.ఈ చిరుధాన్యాల పంటను పశువులు మేసిన తర్వాత ఈనె భూమిలో కలియ దున్నడం ద్వారా సేంద్రియ కర్బనం బయోమాస్ పెరుగుతుందన్నారు.దీనివల్ల ప్రధాన పంటకు కావలసిన పోషకాలన్నీ సంవృద్ధి గా అందుతాయని వెల్లడించారు.తద్వారా ఎటువంటి రసాయనిక ఎరువులు వాడకుండా ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడి సాధించడానికి ఎక్కువ అవకాశాలు ఉంటాయన్నా రు.ఈ కార్యక్రమంలో ఏపి సిఎన్ఎఫ్ సిబ్బంది రమాదేవి విఏఏ తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజీ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి



**తిరువూరు,జూన్ 25 (వార్తాప్రభ) :** డ్రైనేజీ వ్యవస్థ లేక నానా అవస్థలు పడుతున్న తిరువూరులోని 11 వ వార్డు వాసులు 11వ వార్డు ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా డ్రైనేజీ పూడికతీత పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి ఈ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కొలిక పోగు .నిర్మల,11 వ వార్డు కౌన్సిలర్ సుందర్. కుమార్, మున్సిపల్ కమిషనర్ మనోజ,నాయకులు పాల్గొన్నారు

## సమచార హక్కు చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలి-ఏవో కె.సిహెచ్. సూరిబాబు

● వెల్లటూరులో సమచార హక్కు చట్టం 2005పై రైతులకు అవగాహన



**జి.కొండూరు,జూన్ 25 (వార్తాప్రభ) :** సమచార హక్కు చట్టంపై రైతులు అవగాహన కలిగి ఉండాలని జి.కొండూరు మండల వ్యవసాయ అధికారి కె.సిహెచ్. సూరిబాబు అన్నారు.వెల్లటూరు గ్రామంలో రైతు సేవా కేంద్రంలో సమచార హక్కు చట్టం 2005పై రైతులకు బుధవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో సూరిబాబు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ద్వారా రైతులు తమకు కావలసిన సమాచారాన్ని కోరవచ్చు అని తెలిపారు.సదరు అర్జీ ని ప్రతి శాఖలో ఉండే పౌర సమాచార అధికారికి ఇచ్చినట్లయితే కావలసిన సమాచారాన్ని 30 రోజులలో పొందవచ్చని తెలియజేశారు. అలా పొందలేక పోయినట్లయితే అదికృత సమచార అధికారి ద్వారా మరల సమాచారం ను కోరవచ్చు అని పేర్కొన్నారు.ఈ కార్యిక్రమంలో గ్రామానికి చెందిన పచ్చిగోళ్ళ బాలకృష్ణ, విఏఏ దేవి, రైతులు పాల్గొన్నారు.

## వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ మెగా జాబ్ మేళా విజయవంతం

- జాబ్ మేళా తో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహణ




**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** వరల్డ్ వెల్ బీయింగ్ ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ సాంబేలు శాంతి బాయి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. వివిధ జిల్లాల నుంచి రాష్ట్ర ల నుండి అభ్యర్థులు పాల్గొని చక్కని ఉద్యోగ అవకాశాలు పొందుకున్నారని మరియు బ్లడ్ డొనేషన్ క్యాంప్, అన్నదానం, వస్త్రదానం, ప్లాంటేషన్ కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేశారు డబ్ల్యూ డబ్ల్యూ బి ఫౌండేషన్ చైర్మన్ శాంతి బాయి.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య మనవలు నరసింహారావు, తన్నీరు నరసింహారావు, గుర్రం జాషువా మనవరాలు రేవతి, ఎస్ కె బి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లక్ష్మీకుమారి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బాలయ్య, అంబేద్కర్ ఆశయ సాధన కమిటీ చైర్మన్ కాల్వ రవి,ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జంగా జ్యోతి ప్రసాద్, విశ్వా మిత్ర చౌహాన్ , వెంకటయ్య, కృష్ణ కుమారి,శిరీష, మెట్టు గోవిందరెడ్డి, గవర్నమెంట్ హాస్పిటల్ హెచ్వోడి చారి, హరినాథ్ , పట్టాభి,హెచ్ ఆర్ శ్రీనివాస్, వివిధ కంపెనీల హెచ్ ఆర్ లు పాల్గొన్నారు.

## ఎంపీడీవోను సన్మానించిన కె వి ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల అధినేత



**విస్సన్నపేట,జూన్ 25 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో కేపిఆర్ కన్వర్షన్ హాల్ కాంప్లెక్స్ లో ఉన్న కెవిఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాల అధినేత కె.వి.ఆర్ ఎంపీడీవో చిన్న రాట్నాలును పట్టు శాలువాతో సుగంధ పరిమళాలు వెదజల్లే పువ్వుల బొకేలతో ఘన సన్మానం నిర్వహించారు. తొలుత విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఎంపీడీవో ప్రసంగిస్తూ ఈ సమాజంలో పేదవాని ఆర్థిక ఎదుగుదలకు పరమపద సోపానం వంటిది విద్య అని చెప్పారు. చరిత్ర పుటలలో సువర్ణాక్షరాలతో లిఖించబడిన చరిత్ర కలిగిన గొప్ప గొప్ప వారిలో సామాన్య కుటుంబంలో జన్మించి ఎడ్యుకేషన్ అనే వజ్రాయుధంతోనే ఐఏఎస్ ఐపీఎస్ ఐఆర్ఎస్ ఐ ఎఫ్ ఎస్ డాక్టర్లు ప్రొఫెసర్లు ఇంజనీర్లుగా అత్యున్నత స్థాయికి ఎదిగిన వారు ఎందరు ఎందరో మహానుభావులు మనకు ఆదర్శం అన్నారు. కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కళాశాలలో తరగతి పాఠ్యాంశాలతో పాటు అన్ని రకాల పోటీ పరీక్షలకు కోచింగ్ ఇవ్వటం అనేది విప్లవాత్మకమైన వినూత్నప్రయోగం అన్నారు. దానికి నేను కెవిఆర్ ని అభినందిస్తున్నానని చదువుతోపాటు పోటీ పరీక్షలకు వారంలో కొన్ని రోజులు కేటాయించటం ఎడ్యుకేషన్ పూర్తయి బయటకు వెళ్లే సమయానికి మనం వేయవలసిన తొలి అడుగు పట్ల మనకు సంపూర్ణ అవగాహన మానసిక ధైర్యం వస్తుంది అని ఆయన తెలిపారు.. ఇంటర్మీడియట్ అనేది మీరు తీసుకునే నిర్ణయానికి భవిష్యత్తు మీ జీవితంలో ఏ దిశకు నడవాలో దిక్సూచిగా పయనించేందుకు ఉపయోగపడుతుందన్నారు. మీరు కనేకలలు సహకారం చేసుకునేందుకు కె.వి.ఆర్ ఎడ్యుకేషన్ ప్లస్ కోచింగ్ ఆలోచనలతో ముందుకు రావడం విద్యార్థులను ఉద్దేశించి మీకు ఎంతో మంచిదన్నారు. అనంతరం కెవిఆర్ మాట్లాడుతూ జీవితంలో ఏదో ఒక రంగంలో సూపర్ స్టార్ కావాలనే లక్ష్యంతో పాటు కృషి పట్టుదల ఆసక్తి కూడా కావాలని కోచింగ్ సెంటర్ ద్వారా వందలాది మంది విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాలతో పాటు సచివాలయ ఉద్యోగాలలో అత్యధిక పోస్టులను పొందిన రికార్డు కెవిఆర్ ది అని తెలియజేశారు. ఎంపీసీ, బైపీసీ, సిఇసి, హెచ్ ఇ సి, ఎం ఇ సి జనరల్ కోర్సులతోపాటు డైరీయింగ్ వెటర్నరీ అసిస్టెంట్, అగ్రికల్చర్ కోర్స్, మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, నర్సింగ్, సర్వేయర్, ఫిజియోథెరపీ ఇంటర్మీడియట్ తో సమానమైన కోర్సులు కూడా అందుబాటులోకి తెచ్చామని పూర్తి చేసిన విద్యార్థులు నీట్ పరీక్షలో ఉత్తీర్ణులై తదుపరి డిగ్రీ చేయవచ్చు అన్నారు. ఇంటర్ క్లాసులతోపాటు కోచింగ్ కార్యక్రమాన్ని కూడా ప్రారంభించమన్నారు.కళాశాల లెక్చరర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను గ్రామ టి.డి.పి. కమిటీలు విస్తృతంగా ప్రచారం చేయాలి

● బాపులపాడు మండల టి.డి.పి. ఎన్నికల పరిశీలకులు పీతా గోపీచంద్



**హనుమాన్ జంక్షన్,జూన్ 25 (వార్తాప్రభ) :** గన్నవరం నియోజకవర్గంలో కొత్తగా నియమించబడిన గ్రామ టి.డి.పి. కమిటీ బాధ్యులు ప్రభుత్వం అమలుచేసే సంక్షేమ కార్యక్రమాలను గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని బాపులపాడు మండల టిడిపి ఎన్నికల పరిశీలకులు రాష్ట్ర అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్ పీతా గోపీచంద్ సూచించారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు గన్నవరం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు సూచనల మేరకు బాపులపాడు మండలం, రంగన్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ సమావేశంలో గ్రామ టి.డి.పి. కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నారు. గ్రామ టి.డి.పి. అధ్యక్షులుగా పలగాని వీరాంజనేయులు, ఉపాధ్యక్షులుగా కొలుసు రాంబాబు, ప్రధాన కార్యదర్శిగా మైనేని శ్రీనివాసరావు, కార్యనిర్వాహక కార్యదర్శులుగా తలారి యోహాను, దేవరకొండ రాంబాబు, గుర్రాల శ్రీనివాసరావు, కార్యదర్శులుగా సగ్గుర్తి కాశీవిశ్వనాథం, ఆలపాటి శ్రీనివాసరావు, దువ్వూరి ఏసురాజు, కోశాధికారిగా మడుపల్లి ఉమామహేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ తెలుగుయువత, తెలుగు మహిళ, తెలుగు రైతు, ఇతర అనుబంధ సంఘాలకు కూడా అధ్యక్ష, కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బాపులపాడు మండలంలోనే గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులందరు సమైక్యంగా ఉండి గత ప్రభుత్వ హయాంలో వై.సి.పి. గాలిలో కూడా గ్రామ సర్పంచ్, ఎం.పి.టి.సి. సభ్యులను తెలుగుదేశం పార్టీ తరపున గెలిపించటం గొప్ప విషయమని పీతా గోపీచంద్ కొనియాడారు. ఈ సమావేశంలో సీనియర్ టి.డి.పి. నాయకులు, ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు, మండల టి.డి.పి. అధ్యక్షులు దయాల రాజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పుట్టా సురేష్, కార్యనిర్వాహక కార్యదర్శి మొవ్వా వేణుగోపాల్, ఎం.పి.టి.సి. సభ్యులు పుసులూరి లక్ష్మీనారాయణ, పి.ఎ.సి.ఎస్. మాజీ అధ్యక్షులు తుమ్మల దశరథరామయ్య, ఎం.పి.సి.ఎస్. అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు, గ్రామ టి.డి.పి. నాయకులు కసుకుర్తి అర్జునరావు, బెజవాడ వెంకట కృష్ణారావు, కనకవల్లి శేషగిరి రావు, కసుకుర్తి వేణుబాబు, బత్తిన గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల ఆవేదన అర్థం చేసుకోండి..

● ప్రభుత్వ, పార్టీ పదవులలో మా ప్రాధాన్యత మాకు ఇవ్వండి ● అఖిల భారత యాదవ మహాసభ నాయకుల డిమాండ్



**పెద్దపల్లి,జూన్ 25 (వార్తాప్రభ) :** పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యాదవ చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు సలేంద్ర రాములు యాదవ్ అధ్యక్షతన జరిగిన పత్రికా సమావేశం జరిగింది.ఈ సమావేశం లో అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో జూన్ 23 తారీకు రోజున జరిగిన గాంధీభవన్ లో గొర్రెలు అనే అంశం పైన పత్రిక సమావేశాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గత 20 నెలలుగా గొర్రెలకు, మేకలకు, పశువులకు సంబంధించిన మందులను, వాటి బాగోగులను పశుసంవర్ధక శాఖ, రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. కాంగ్రెస్ పార్టీలో, రాష్ట్ర ప్రభుత్వంలో యాదవుల పాత్ర లేకుండానే ప్రభుత్వము నడుస్తున్నదని, ఏ ప్రభుత్వం కూడా యాదవుల పాత్ర లేకుండా ప్రభుత్వాలు నడవలేదన్నారు. రెండుసార్లు మంత్రివర్గ విస్తరణ జరిగిన కూడా మంత్రివర్గంలో స్థానం కల్పించలేదని అలాగే రాష్ట్రస్థాయి నామినేటెడ్ పదవులలో ఒక్కటి కూడా అందించలేదనీ,పార్టీ పదవిలో కూడా యాదవుల ప్రాతినిధ్యం లేకుండా ఉన్నదని ఇది మాకు అవమానంగా, అగౌరవంగా భావించి మా ఆవేదనను ప్రభుత్వానికి, కన్నతల్లి అయినా కాంగ్రెస్ పార్టీకి తెలియజేయాలనే ఉద్దేశంతో గొర్రెలను గాంధీభవన్ కు తోలుకొని వెళ్లి మాకు జరుగుతున్న అవమానాన్ని అగౌరవాన్ని ఆవేదన రూపంలో తెలియచేశామన్నారు. అంతే కానీ రాజకీయ దురుద్దేశం మా సంఘానికి లేదని తెలియపరుస్తూ, రానున్న రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేటువంటి నామినేటెడ్ పదవులలో పెద్దపల్లి జిల్లాకు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. పశు సంవర్ధక శాఖ కే ఒక మోడల్ జిల్లాగా పేరొందిన పెద్దపల్లి జిల్లాను పరిగణలోకి తీసుకొని ఇక్కడి నిజకాంగ్రెస్ పార్టీ నాయకులకు అట్టి పదవులను అందించాలన్నారు. ముఖ్యంగా మా తెలంగాణ రాష్ట్ర గొర్రెల, మేకల పెంపకందారుల అభివృద్ధి సమైక్య చైర్మన్ పదవిని పెద్దపల్లి జిల్లాకు కల్పించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబు పైన ఉన్నదని పెద్దపల్లి జిల్లా యాదవుల తరఫున వారికి విజ్ఞప్తి చేశారు. నూతనంగా మంత్రి బాధ్యతలు చేపట్టిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్, పెద్దపల్లి ఎమ్మెల్యే గౌరవ విజయ రమణారావు , రామగుండం ఎమ్మెల్యే గౌరవ రాజ్ ఠాకూర్ మక్కాన్సింగ్ లు యాదవ్ లకు న్యాయం చేసే బాధ్యత తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం తరఫున అఖిల భారత యాదవ మహాసభ తరఫున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఇతర పార్టీలు బిఆర్ఎస్, బిజెపి ఇలాగే మా యాదవులకు పార్టీ పదవులలో, నామినేటెడ్ పదవులలో మా దామాషా ప్రకారం పదవులను ఇవ్వని పక్షంలో బిజెపి రాష్ట్ర కార్యాలయమును, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమును పెద్ద ఎత్తున గొర్రెల, మేకలతో ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో జికేఎస్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేల్పుల నాగరాజ్ యాదవ్, ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల నరసయ్య యాదవ్, పెద్దపల్లి మండల అధ్యక్షుడు దాడి చంద్రమౌళి యాదవ్, దొంగతుర్తి మాజీ ఎంపీటీసీ దాడి సదయ్య యాదవ్, యువజన విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెత్తుల నాగరాజు యాదవ్ లు పాల్గొన్నారు.

## మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ ను పరిశీలించిన కమిషనర్ లోవరాజు



**నందిగామ,జూన్ 25 (వార్తాప్రభ) :** జిల్లా కలెక్టర్ ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా మీటింగ్ నందు ఎంపీ,శాసనసభ్యులు వార్లు ఈ జిల్లలో ప్రతిపాదించిన కేంద్రీయ విద్యాలయాలు త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించియ-న్నారు. దీనిలో భాగంగా నందిగామ పురపాలక సంఘ పరిధిలో గల తాత్కాలికముగా కేంద్రీయ విద్యాలయమును మహిళా పాలిటెక్నిక్ ట్రైనింగ్ సెంటర్ నందు ఏర్పాటు చేయుట జరిగినది.దీనిలో భాగంగా మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు క్షేత్ర స్థాయి పర్యటనలో ప్రస్తుత పరిస్థితిని పర్యవేక్షించి పై అధికారులకు నివేదించుటకు మధిర రోడ్డులో ఉన్న సెంటర్ ను బుధవారం నాడు పరిశీలించారు. అంతేకాకుండా శాశ్వత భవనములు నిర్మంచుటకు 2 సంవత్సరాల క్రితం ప్రతిపాదించిన స్థలములను కూడా సందర్శించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జె. ఫణి శ్రీనివాసరావు ,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన వారికి తల్లికి వందనం జమ అయ్యేలా చూడాలి



**అమలాపురం,జూన్ 25 (వార్తాప్రభ) :** అంగన్వాడి కేంద్రాలలో పూర్వపు ప్రాథమిక విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థలలో చేరి నమోదు అయ్యే విధంగా ఐసిడిఎస్, సిడిపివోలు ఎంఈఓలు పూర్తి సమన్వయం వహించాలని జిల్లా కలెక్టరు మహేష్ కుమార్ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నందు మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు , విద్యా శాఖకు చెందిన మండల విద్యాశాఖ అధికారులతో సంయుక్తంగా సమావేశం నిర్వహించి అంగన్వాడీ నుండి ఒకటో తరగతిలో ప్రవేశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తల్లికి వందనం కార్యక్రమాన్ని అమలు చేస్తోందని దీనిలో భాగంగా అంగన్వాడీల నుండి ఒకటో తరగతిలో చేరే ప్రతి ఒక్కరికి ఈ తల్లికి వందనం లబ్ధిని పొందేలా చూడాల్సిన బాధ్యత ఇరు శాఖలపై ఉందన్నారు. ఈ కేవైసీ పెండింగ్ అంశాలపై డి ఎల్ డి వో లు ప్రత్యేక దృష్టిసారించి అర్హులైన వారికి లబ్ధిని చేకూర్చాలన్నారు. అంగన్వాడీల నుండి బయటకు వెళ్లేవారు ప్రీస్కూల్ నుంచి ఒకటో తరగతిలో చేరే వారిని సమగ్రంగా గుర్తిస్తూ హేతుబద్ధంగా లబ్ధిని అందించేందుకు ఇరు శాఖలు సమగ్ర డేటాను రూపొందిస్తూ కీలక భూమిక పోషించాలని సూచించారు. అంగన్వాడీల నుండి ప్రీ స్కూలు నుండి బయటకు వెళ్లినవారు. ప్రైవేట్ ప్రభుత్వ పాఠశాలలు లేదా ఇతర జిల్లాలు రాష్ట్రాలకు వెళ్లి జాయిన్ అవుతున్నారా అనే కోణంలో విశ్లేషించి సమగ్ర డేటాను రూపొందించి సమర్పిం చాలని ఆదేశించారు. ఇప్పటివరకు రెండో తరగతి నుండి పదవ తరగతి వరకు తల్లికి వందనం నిధులు జమ అయ్యాయని. జూలై 1 నుండి ఒకటో తరగతి లో చేరిన వారికి తల్లికి వందనం లబ్ధిని ప్రభుత్వం అందించ నుందన్నారు.ఈ లోపుగా అన్ని ప్రక్రియలు పూర్తి చేసి అర్హత పొందిన వారికి తల్లికి వందనం నిధులు జమ అయ్యేలా చూడాలని ఆయన ఆదేశించారు. ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన తొమ్మిది కేటగిరీల పాఠశాలల నిర్వహణలో తరగతి గదుల సర్దుబాటు చర్యలను డీఈఓ సమన్వయంతో చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఇఓ షేక్ సలీం భాష, ఐసిడిఎస్ పిడి శాంతి కుమారి, సమగ్ర శిక్ష ఏపీసి జి.మమ్మీ, ఉప విద్యాశాఖ అధికారులు జి.సూర్య ప్రకాశం,సుబ్రహ్మణ్యం ఎంఈఓ లు సిడిపిఓలు పాల్గొన్నారు.

## వాటర్ ప్లాంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కొలికపూడి



**తిరువూరు,జూన్ 25 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలోని 16 వార్డులో జగన్నాథపురం లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశా లలో గల విద్యార్థి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే కొలికపూడి. శ్రీనివాసరావు అనంతరం విద్యార్థులకు అవసరమయ్యే నీటి సదుపాయం కోసం వాటర్ ప్లాంట్ ను ప్రారంభించారు అనంతరం విద్యార్థులకు ప్రభుత్వం అందజేసే స్కూల్ కిట్లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తొలి ఏడాది లో 63 లక్షల తల్లులకు తల్లికి వందనం ఇచ్చామని అలానే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులకు మెరుగైన విద్య కోసం అనేక సంస్కరణ చేపట్టామని ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చొరవతో ప్రభుత్వ పాఠశాల రూపురేఖలు మారుతున్నాయని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

## సీఎం సహాయనిధి పేదలకు వరం : యార్లగడ్డ



**గన్నవరం,జూన్ 25 (వార్తాప్రభ) :** ముఖ్యమంత్రి సహాయనిది పేదరోగుల పాలిట వరంగా మారిందని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. గన్నవరం నియోజకవర్గం లోని ఇరువురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధినుండి మంజూరు చేయించిన ఎల్ఓసి లను ఆయన అందజేశారు. మంగళవారం రాత్రి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉంగుటూరుకు చెందిన అంబటి రంగారావుకు రూ.70 వేలు, గన్నవరంవాసి నాగసూరి లక్ష్మీ నాంచారయ్యకు రూ.2.75 లక్షల ఎల్ఓసిలను రోగుల కుటుంబ సభ్యులకు వెంకట్రావు అందజేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ పేద రోగులకు సత్వర, కార్పొరేట్ వైద్యం అందించేందుకు సీఎం సహాయానిధి ద్వారా నిధులు మంజూరు చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రోగులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్






**జవహర్ నగర్, యు జూన్ 25:(వార్తా ప్రభ)**మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు ఇవ్వడానికి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వసంత అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ విచ్చేసి జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేశ్ గౌడ్ తో,పాటు మాజీ కార్పొరేటర్లు,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,పలువురు నాయకులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకి మంజూరు ప్రతాలు అందజేశారు.ఈ సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జి తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా కూడా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏమాత్రం ఆలస్యం చేయకుండా ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని బట్టి లబ్ధిదారులకు ప్రతి సోమవారం చెల్లింపులు జరుగుతున్నాయని,మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుండా నాలుగు విడతల్లో ఇందిరమ్మ లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోని జమ చేస్తున్నాం.బేస్మెంట్ పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు,గోడల నిర్మాణం పూర్తయిన తర్వాత 1లక్ష25 వేలు,స్లాబ్ పూర్తయిన తర్వాత 1లక్ష75 వేలు,మిగిలిన పనులు పూర్తయిన తర్వాత లక్ష రూపాయలు విడుదల చేస్తున్నారని తెలిపారు.ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం మన నియోజకవర్గానికి మొదటి విడతలో 3500 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారని,పలు ఇండ్లు నిర్మాణాలు జరుగుతున్నాయని,మిగతా ఇండ్లను కూడా త్వరలో ప్రారంభించి పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు,పలు సాంకేతిక కారణాల వల్ల కొంతమందికి ఇండ్లు రాలేవని,ఇది నిరంతర ప్రక్రియ అని,ఇంకా అర్హులైన వారు ఎవరు ఉన్న వారందరికీ ఇండ్లు కేటాయించడానికి కృషి చేస్తామని తెలిపారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్.ఓ.సి. అందజేసిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,జూన్ 25 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ కి చెందిన సుధారాణి కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి ద్వారా మంజూరైన 2,50,000/- రెండు లక్షల యాభై వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసి మంజూరి పత్రాన్ని బాధిత కుటుంబానికి పీఏసి చైర్మన్ ఆరెకపూడి అందజేశారు.ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

## విద్యతోనే బాలల భవిష్యత్తుకు పునాది

**వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్షరాభ్యాస కార్యక్రమం**

**హాజరైన టి పి సి సి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఝాన్సీ రెడ్డి**



**తొర్రూరు జూన్ 25(వార్తా ప్రభ)**స్థానిక పట్టణ కేంద్రంలోని నితిన్ భవన్‌లో వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల కోసం నిర్వహించిన అక్షరాభ్యాసం 10 వేల పలకల పంపిణీ కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి స్వయంగా చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సి రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్ రావు ఎన్నో ప్రజా ప్రయోజన కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని కొనియాడారు. ఫౌండేషన్ చేపడుతున్న విద్యా సేవా కార్యక్రమాలు ఎంతో ప్రేరణాత్మకంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యారంగ అభివృద్ధికి తమ వంతు కృషిగా తన కుటుంబ ట్రస్ట్ ద్వారా ఒక్క లక్ష రూపాయల తక్షణ విరాళాన్ని ఈ సందర్భంగా అందజేస్తున్నట్టు ప్రకటించారు.విజ్ఞానమే భవిష్యత్తుకు పునాది అవుతుందన్న దృష్టితో చిన్నారుల్లో విద్యపై ఆసక్తి కల్పించేందుకు, అక్షరాభ్యాసాన్ని ప్రోత్సహించేందుకు ఇలాంటి కార్యక్రమాలు అత్యంత కీలకం అన్నారు . తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ధ చూపుతుందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వందేమాతరం ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పార్టీ అభివృద్ధికి నిరంతరం టీపీసీసీ జనరల్ సెక్రటరీ గా కష్ట పడతా

**ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతులు మీదుగా నియామక పత్రం తీసుకున్న నాగా సీతారాములు**



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 25 (వార్తా ప్రభ)** కొత్తగూడెం .హైదరాబాద్ గాంధీ భవన్ లో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన టీపీసీసీ కార్యవర్గ సమావేశం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ భట్టి విక్రమార్క ఇటీవల నియమితులైన టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులకి నియామక పత్రాలు అందజేశారు. ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ చేతులు మీదుగా నియామక పత్రం తీసుకున్న నాగా సీతారాములు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో పార్టీ ఇచ్చిన బాధ్యతను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉంటానన్నారు. పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకుని సమిష్టిగా ముందుకు వెళ్తానని, కష్టపడి పనిచేసిన వారికి గుర్తింపు వస్తుంది అని చెప్పడానికి తానే నిదర్శనమన్నారు. స్టూడెంట్ ఆర్గనైజేషన్ నుండి మొదలై మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల వరకు ఎన్నో ఒడిదుడుకులు, ఒత్తిళ్ళు, అవమానాలు, అరెస్టులు, ఉద్యమాలు అన్ని చూసుకుంటా కేవలం పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమం కోసం గత 3 దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ లోనే కొనసాగిన తనకు గతంలో టీపీసీసీ మెంబెర్ గా ఇప్పుడు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మెల్యే, ఎంపి, ఎమ్మెల్సీ ఆశావాహుడిగా ఉండి తనకు టికెట్ దక్కనప్పటికి అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు ఎన్నికల్లో పార్టీ లైన్ దాటకుండ ప్రచారం చేసిన వ్యక్తిత్వం తనదన్నారు. కష్టపడి పని చేస్తే అధిష్టానం గుర్తుంచి సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ మహా వృక్షమని, ఆ నీడలో అందరం కలిసి సమిష్టిగా పని చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం నిరంతరం కృషి చేస్తామన్నారు. తనపై నమ్మకంతో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, చైర్ పర్సన్ సోనియా గాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘు రాంరెడ్డి , రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి లకు నాగా సీతారాములు కృతజ్ఞతలు తెలిపారు.

# కబ్జాదారుల నుండి నా భూమిని రక్షించండి

- బాధితుడు గౌరీ సతీష్
- అసైన్డ్ భూములను ఆక్రమించి, డి బి ఎం 60 కాల్వ గట్టు ధ్వంసం చేసిన తీరు





**తొర్రూర్ జూన్ 25 (వార్తా ప్రభ)**తొర్రూర్ మండలం అరిపిరాల మెయిన్ రహదారి, కోటిలింగాల దేవాలయం, పక్కన డిబిఎమ్ 60, సాగునీటి పెద్ద కాలువను, హిటాచి తో, కూల్చి అక్రమంగా రెండెకరాల 34 గుంటలు భూమిని, అరిపిరాల గ్రామానికి చెందిన, వల్లపు మల్లయ్య, ఊడుగుల శీను గుండాల యాకయ్య అను వ్యక్తులు, తన భూమిని కబ్జా చేశారని, చర్లపాలెం గ్రామ నివాసి, గౌరీ సతీష్, ఆవేదన వ్యక్తం చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం, అరిపిరాల సరిహద్దు డిబిఎం60 పెద్ద కాలువ కుడి భాగం కింది భాగంలో ప్రభుత్వ అసైన్డ్ భూమిగా, సుమారు 18 ఎకరాలు, కలిగి ఉన్నదని, ఆ భూమిలో మా తాతల తండ్రుల నాటి నుండి, లావణి పట్టా కింద, సర్వే నెంబర్ 835, కింద తన తాత పేరు మీద మూడు ఎకరాలు ఉండగా కెనాల్ కాల్వ పోవడం మూలంగా 2.34 గుంటల భూమి తన తాత పేరు పై ఉందని, వారు తెలిపారు. తాత నుండి మా తండ్రికి అనంతరం నా పేరు పై వారసత్వంగా రావలసిన భూమిని, ఇటీవల కాలంలో అరిపిరాల గ్రామానికి చెందిన వల్లపు మల్లయ్య ఉడుగుల శ్రీను, గుండాల యాకయ్య, అనే వ్యక్తులు, దౌర్జన్యంగా కబ్జా చేసి, రాతి స్తంభాలతో, ఫెన్సింగ్ నాటి తనను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని సతీష్ మీడియా ముందు తన ఆవేదన వ్యక్తం చేశారు. నా భూమి కబ్జా కు గురి కావడంతో తొర్రూర్ రెవిన్యూ కార్యాలయంలో, గత వారం ఫిర్యాదు చేశానని, అయినా కూడా, హిటాచి, వాహనంతో, భూమిని పూర్తిగా చదును చేసి, డిబిఎం 60 కాల్వను, ధ్వంసం చేసి దారి నిర్మాణం చేసుకొని, వారి ఇష్ట రాజ్యంగా వ్యవహరించారని, ఆయన కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం రెవిన్యూ అధికారులను, కలువగా, విచారణ నిమిత్తం ఆర్ ఐ నీ ఫీల్డ్ ఎంక్వయిరీ కి పంపడం జరిగిందని, ఆయన పేర్కొన్నారు. కొండ బత్తుల రామకృష్ణ, అనే వ్యక్తి, అదే భూమి కింది భాగంలో, తన పట్టా భూమి ఉందని, ఆ భూమిలోకి వ్యవసాయం చేసుకోవడానికి వెళ్లే దారిని కూడా, కబ్జా చేసి, తనను కూడా వేధిస్తున్నారని, ఈ కబ్జాదారుల నుండి, మాకు ప్రాణ భయం ఉందని, ఆయన తెలిపారు.అనంతరం ఈ అంశంపై తహశీల్దార్ పూర్తి విచారణ చేపట్టి, ఇరుపక్షాలకు నోటీసులు జారీ చేసి, భూమికి సంబంధించిన ఆధారాలను సేకరించి, ఆధారాల ప్రకారం తనకు న్యాయం చేకూరుస్తానని హామీ ఇవ్వడం జరిగిందని సతీష్ తెలిపారు.

# శేరిలింగంపల్లి సర్కిల్ 20 లో అనుమతులకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు..!

- అనుమతులు జి ప్లస్ 2,3,4, నిర్మాణాలు జి ప్లస్ 5,6,7
- మొద్దు నిద్రలో టౌన్ ప్లానింగ్ విభాగం
- మామూళ్ల మత్తులో కింది స్థాయి సిబ్బంది, అధికారులు
- టౌన్ ప్లానింగ్ విభాగంలో రాజ్యమేలుతున్న అవినీతి
- మామూళ్ల మైకంలో కూల్చివేతలు మరిచిన అధికారులు
- ప్రజల ఫిర్యాదులు పత్రికలలో కథనాలు అధికారుల్లో మాత్రం స్పందన కరువు
- మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు ఉన్నా లేనట్టేనా....?
- క్షేత్రస్థాయిలో టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించరు.చైన్ మెన్ లదే రాజ్యం




కొండాపూర్ రాజరాజేశ్వరి కాలనీలోని ప్లాట్ నెంబర్ 983



మజీద్ బండ మారుతి నగర్ లోని ప్లాట్ నెంబర్ 35



శ్రీరామ్ నగర్ సి బ్లాక్ లోని 1-57-387



**శేరిలింగంపల్లి,జూన్ 25 (వార్తాప్రభ)** శేరిలింగంపల్లి సర్కిల్ లో అనుమతులకు మించి అక్రమ నిర్మాణాలు జరుగుతున్న ప్పటికీ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు.శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధిలోని కొండాపూర్,గచ్చిబౌలి, శేరిలింగంపల్లి డివిజన్ లోని రాజరాజేశ్వరి కాలనీ లోని ప్లాట్ నెంబర్:- 983,శ్రీరామ్ నగర్ సి బ్లాక్ లోని ప్లాట్ నెంబర్ :-1-57-387,ప్రభుపాద లేవట్ మారుతి కాలనీ లోని ప్లాట్ నెంబర్ :-35 లో ఆ నిర్మాణదారులు కేవలం రెండు,మూడు,నాలుగు అంతస్తులకు నిర్మాణ అనుమతులు తీసుకొని ఆపైన అదనంగా మరో రెండు,మూడు,నాలుగు అంతస్తులు, ఆపైన పెంట్ హౌస్,సెట్ బాక్స్,ఇంకుడు గుంతలు లేకుండా నిర్మాణం చేస్తున్నారు.శేరిలింగంపల్లి సర్కిల్ 20 పరిధి కొండాపూర్ డివిజన్ రాజరాజేశ్వరి కాలనీ,ప్రభుపాద లేవట్,శ్రీరామ్ నగర్ బీ.సి బ్లాకుల్లో జరుగుతున్న ఈ అక్రమ నిర్మాణాల పై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.బాధ్యత కలిగిన అధికారులుగా అక్రమ నిర్మాణం పై ఉక్కుపాదం మోపాల్సిన వారు ఇలా వదిలేయడం వెనుక అంతర్యం ఏమిటని ప్రజల విమర్శిస్తున్నారు.అక్రమ నిర్మాణాలు వలన ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతున్నప్పటికీ అధికారుల మౌనం మాత్రం పెను ప్రమాదాలకు కారణమయ్యే అవకాశం ఉందని ప్రజల హెచ్చరిస్తున్నారు.

వార్తా ప్రభ

# హైదరాబాద్

## మాదక ద్రవ్యాల రహిత సమాజ స్థాపనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ఎస్పీ రోహిత్ రాజు**





**భద్రాద్రి కొత్తగూడెం జిల్లాజూన్ 25 (వార్తా ప్రభ)**యువత,విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉన్నత లక్ష్యసాధనకై కృషి చేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు.అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నివారణకై అవగాహనా వారోత్సవాలలో భాగంగా సుజాతనగర్ ఎస్.ఐ రమాదేవి ఆధ్వర్యంలో వేపలగడ్డ లోని ధన్వంతరీ ఫార్మసీ కళాశాల నందు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎస్పీ తెలిపారు.విద్యార్థులదృష్టి తమ భవిష్యత్తు జీవిత లక్ష్యం పై మాత్రమే ఉండాలని,నిషేధిత గంజాయి,డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు,యువత ఆకర్షితులు కావద్దని జిల్లా అన్నారు.గంజాయి,డ్రగ్స్ అలవాటు వలన శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని పాడుచేస్తుందని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన గంజాయి రహిత ప్రాంతమే లక్ష్యంగా భద్రాద్రి కొత్తగూడెం పోలీసు శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు,గ్రామాల్లో అవగాహనా కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు.మత్తుకు బానిస అవడానిని అనేక కారణాలు ఉంటాయి పరిసరాల ప్రభావం,చెడు స్నేహితులు, సన్నిహితుల వలన చెడు మార్గాల వైపు వెళ్ళవద్దని గంజాయి, డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు, యువత గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు.మత్తు పదార్థాలను అరికట్టేందుకు యువత,విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని తెలిపారు. డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. యువత యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ వారు ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. మీ మీ ప్రాంతాలలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు.యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలను అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేశామన్నారుఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్,కొత్తగూడెం 2టౌన్ సీఐ ప్రతాప్,చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,1టౌన్ సీఐ కరుణాకర్,3టౌన్ సీఐ శివప్రసాద్,ఐటి సెల్ ఇన్స్పెక్టర్ రాము, కళాశాల చైర్మన్ అరికెల భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

## కాలనీలలోనీ సమస్యలను ఏం.ఎల్.ఏ.గాంధీ సహకారంతో దశలవారీగా పరిష్కరిస్తున్నాం.



**శేరిలింగంపల్లి ,జూన్ 25 (వార్తాప్రభ):**మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగపురం కాలనీ వాసులు పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీకాంత్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరంగాపురం కాలనీ వాసులు తనదృష్టికి తీసుకువచ్చిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి,పీఏసీ చైర్మెన్ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో కాలనీలో నెలకొన్న వివిధ సమస్యలను దశలవారిగా పరిష్కరిస్తామని,కాలనీలో అసంపూర్తిగా మిగిలి పోయిన యూజీడీ పనులను,సీసీరోడ్ల నిర్మాణ పనులను త్వరి తగతిన పూర్తిచేస్తామని,మంజీర తాగునీటి వసతిని మెరుగుపరుస్తామని తెలిపారు, శ్రీరంగాపురం కాలనీలో దశలవారిగా అన్ని పనులు పూర్తిచేసి కాలనీలో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని కార్పొరేటర్ శ్రీకాంత్ తెలిపారు,మియాపూర్ డివిజన్ ప్రజలకు అన్నివేళల్లో అందుబాటు లో ఉండడం జరుగుతుందని,డివిజన్ ప్రజలకు ఎలాంటి సమస్యలున్నా తమ దృష్టికి తీసుకురావాలని,మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం కాలనీవాసులు కేశవరావు, సుబ్బారావు, రామకృష్ణ,ప్రసాద్,గంగరాజు,మూర్తిరాజు,రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## బావిని తవ్వి బాలుడి మృతదేహం వెలికితీత

**రంగారెడ్డి, ,జూన్ 25 (వార్తాప్రభ):** మైలార్ దేవ్ పల్లి లక్ష్మి గూడా లో విషాద ఛాయలు నెలకొన్నాయి. బావిలో పడ్డ ఐదు ఎండ్ల బాలుడి మృతదేహాన్ని సహాయక బృందాలు బయటకు తీసాయి. 12 గంటలుగా సహాయక బృందాలు శ్రమించాయి.తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించారు కుటుంబ సభ్యులు విషాదం లో మునిగిపోయారు.

# ఎడిటోరియల్

## ఒంటరి బతుకే బెటర్.. మారుతున్న యువత ధోరణి

ఒకప్పుడు పెళ్లి అనే వ్యవస్థ జీవితంలో తీరని కర్మలన్నిటికీ ముగింపు. స్థిరత్వానికి ప్రతీకగా భావించబడేది. "ఇల్లు, ఇల్లాలు, పిల్లలు" అనే మూడు మంత్రాల చుట్టూ ఓ జీవితాన్ని అల్లుకునే ప్రయత్నం తల్లిదండ్రులు మాత్రమే కాదు.. యువతలోనూ సహజంగా కనిపించేది. కానీ ఇప్పుడు ఆ దృశ్యాలు మారిపోయాయి. "సోలో బ్రతుకే సో బెటరు" అనే టైటిల్ సినిమాకు మాత్రమే పరిమితమై ఉండకుండా నేటి యువత జీవితానికి మార్గదర్శకంగా మారుతోంది. భారతీయ సమాజంలో గతంలో పెళ్లి ఒక తప్పనిసరి దశ. 25ఏళ్లు దాటేసరికి "ఏం బాబు, ఇంకా పెళ్లి చేసుకోలేదా?" అనే ప్రశ్నలు వర్షంలా కురవడం సహజం. కానీ ఇప్పుడు ఈ ప్రశ్నలకు సమాధానంగా చాలా మంది యువత "ఇంకా ఆలోచన లేదు".. "ఫ్రీగా బ్రతకటం బెటర్ అనిపిస్తుంది" అనే అభిప్రాయాలను బహిరంగంగా పంచుకుంటున్నారు. పెళ్లి ఒక "లైఫ్ అచీవ్‌మెంట్" కాదని భావించే మనస్తత్వం విస్తృతమవుతోంది. అధికారిక లెక్కలు లేకపోయినా.. సామాజిక పరిశీలనల ప్రకారం దేశంలో 25%-%40 వయస్సు గల యువతలో కనీసం 10%-%15 శాతం మంది పెళ్లికి దూరంగా ఉన్నారు. మాల్దీవులు, స్వీడన్ లాంటి దేశాల్లో ఇది సహజ ప్రక్రియగా మారింది. సంప్రదాయాల చుట్టూ బతికే భారతదేశంలో ఇది ఓ పెద్ద మార్పే. అంతేకాదు పెద్ద పెద్ద నగరాల్లో అయితే ఈ శాతం 20కి చేరనుంది. ఇది కేవలం నగరాలకు పరిమితం కాదు. గ్రామీణ ప్రాంతాల్లోనూ వ్యవసాయ ఆధారిత జీవితాల్లో పెళ్లి ప్రయత్నాల తీవ్రత తగ్గిపోతుంది. కనీసం ఉద్యోగం లేకుంటే పెళ్లి సాధ్యపడదన్న నమ్మకం ప్రజల్లో విస్తరించింది. పొలం ఉన్నా, భూములు ఉన్నా, వాటికి విలువ లేకపోవడం, ఆర్థిక భద్రతపై పెరిగిన చైతన్యం వల్ల పెళ్లి అనేది గడచిన దశగా మారిపోయింది.

ఉద్యోగం లేకపోతే పెళ్లికి ఛాన్స్ లేదన్న భయం యువతలో నెలకొంది. నిరుద్యోగంతో పెళ్లి చేయాలంటే తల్లిదండ్రులకు భారంగా మారడం అనే ఆలోచన వల్లే కాదు, అమ్మాయిల తల్లిదండ్రులు కూడా వధువు భవిష్యత్తు గురించి ఆలోచిస్తూ ఉద్యోగం లేని వరుడిని కాదనుతున్నారు. పెళ్లి అంటే కట్టుబాట్లు, బాధ్యతలు అనే భావన పెరిగింది. స్వేచ్ఛగా బ్రతకాలని భావించే యువత పెళ్లికి దూరంగా నిలుస్తున్నారు. "నన్ను నేను చూసుకోవడం సులభం, ఇంకొకరిని చూసుకోవడం భారంగా ఉంటుంది" అన్న అభిప్రాయం వేగంగా వ్యాపిస్తోంది. ఈ తరం యువత ప్రేమను తీసుకోవడంలో ఎక్కువ శ్రద్ధ చూపుతూ, ఎప్పుడైనా విడిపోవచ్చు అనే భావనతో రిలేషన్‌షిప్‌లను క్యాజువల్‌గా చూస్తున్నారు. పైగా, పెళ్లికి ముందు మంచి ఉద్యోగం, మంచి ఇల్లు, స్టేటస్, బలమైన ఫ్యామిలీ బ్యాక్‌గ్రౌండ్ వంటివి కావాలని అమ్మాయిలు కోరడం వల్ల చాలామంది కుర్రాళ్లు పెళ్లికి భయపడుతున్నారు. డౌరీ కేసులు, హరాస్‌మెంట్ ఆరోపణలు, సెపరేషన్‌లు, చైల్డ్ కస్టడీ డిస్ప్యూట్లు ఇవన్నీ కలిపి పెళ్లంటే ఇబ్బంది అనే మానసికతను పెంచుతున్నాయి. ఒకప్పుడు కుటుంబాల్లో పెళ్లి తలపెట్టకపోతే అవమానంగా భావించేవారు. కానీ ఇప్పుడిప్పుడే అది మారుతోంది. పెళ్లికి ఒత్తిడి చేయడం తగ్గించేస్తున్నారు. ముదురు బ్రహ్మచారులు అన్న వదంతులు తగ్గిపోతూ, సోలోగా బ్రతకడాన్ని కుటుంబాలు కూడా సహజంగా తీసుకుంటున్నాయి. పెళ్లి చేయకపోతే ఒంటరితనమే మిగలుతుందనేది పాతభావన. ఇప్పుడు ఫ్రెండ్‌సర్కిల్స్, సోషల్ మీడియా, వర్క్ లైఫ్ అన్నింటితో జీవితాన్ని నింపుకునే అవకాశం ఉంది. అలాగే సహజీవన సంబంధాలు, ఓపెన్ రిలేషన్షిప్స్, డేటింగ్ అప్లికేషన్ల వాడకంతో సంతృప్తి పొందే తరం పెరుగుతోంది. చాలా సినిమాల్లో హీరో పక్కన హీరోయిన్ ఉండాల్సిందే అన్న విధంగా కథను తిరిగిస్తారు. కానీ వాస్తవిక జీవితాల్లో మాత్రం ఇప్పటికి సింగిల్స్‌గానే బ్రతికేస్తున్న, తమ మనశ్శాంతికి పెళ్లే అడ్డుగా భావించే యువత చాలా మంది ఉన్నారు. వీరి కథలు స్క్రీన్‌కి దూరంగా ఉన్నా, సామాజిక వేదికలపై స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ ధోరణి కొనసాగితే, భారతదేశంలోని పెళ్లిళ్ల సంఖ్య భారీగా తగ్గే అవకాశం ఉంది. దీంతో పాటు పెళ్లికి ఆలస్యం చేయడం, మద్దతుతో ఉన్న సహజీవనాల పెరుగుదల, సింగిల్ పేరెంటింగ్, చైల్డ్‌ఫ్రీ జీవితాలు వంటి భావనలు ఎక్కువగా కనిపించవచ్చు. పెళ్లి లేకుండానే జీవితం సాఫీగా సాగిపోవచ్చు అన్న నమ్మకాన్ని సమాజం అంగీకరిస్తోందని ఈ ట్రెండ్ చెబుతోంది. "సోలో బ్రతుకే సో బెటరు" అనేది ఒక ఫ్యాషన్ స్టేట్‌మెంట్ మాత్రమే కాదు, నేటి తరం యొక్క మానసిక దృక్పథాన్ని ప్రతిబింబించే వాస్తవికత. పెళ్లి అనే పదానికి ఉన్న గంభీరత కొంత తగ్గినప్పటికీ, వ్యక్తిగత జీవనశైలి, స్వేచ్ఛ, బాధ్యతలపై అవగాహన పెరిగిన కొత్త తరం మారుతున్న సామాజిక నిర్మాణానికి అద్దం పడుతోంది. ఈ మార్పుల్ని సమాజం అర్థం చేసుకోవడం, అంగీకరించడం వల్లే వాస్తవమైన అభివృద్ధి సాధ్యపడుతుంది.

## అమ్మ చెప్పిన జీవిత సత్యాలు



మధురమైన భావన
ఆధ్యాత్మిక చింతన
తుదకు అది అవుతుంది
పరమ పురికి వంతెన
విజయాలకు మార్గము
అహర్నిశలు సాధన
పెద్దవారి మాటలు
గైకుంటే దీవెన
దోచుకొనును శాంతము

గుండెలోని వేదన
పెరిగి పెరిగి అగునోయ్!
అదే నరకయాతన
మహనీయుల వాక్కులు
అభివృద్ధికి ప్రేరణ
వెలలేని సూచనలు
జీవితాన రక్షణ

**గద్వాల సోమన్న,**
9966414580

# జర్నలిస్టుల సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకం

● ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్ ● ఘనంగా ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఐదో వార్షికోత్సవ వేడుకలు ● ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ





**ఇబ్రహీంపట్నం, జూన్ 25(వార్తా ప్రభ ప్రతినిధి):** విధి నిర్వహణతో పాటు జర్నలిస్టుల సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని అభినందించారు ఇబ్రహీంపట్నం సీఐ ఎ.చంద్రశేఖర్, ఇబ్రహీంపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్. ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ ఐదో వార్షికోత్సవ వేడుకలు బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇబ్రహీంపట్నం సీఐ చంద్రశేఖర్, వైద్యాధికారి డాక్టర్ ఫర్వీన్ హాజరయ్యారు. వార్షికోత్సవం సందర్భంగా కేకు కట్ చేసి జర్నలిస్టు సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పీహెచ్ సీలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా నిలుస్తూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న జర్నలిస్టులు, విధి నిర్వహణతో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వీరి సేవలు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని తెలిపారు. జర్నలిస్టులు చేసే సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమ సహకారం అందిస్తామని, విధి నిర్వహణలో ఎలాంటి అడ్డంకులు వచ్చినా అండగా ఉంటామన్నారు. జర్నలిస్టులు కొన్నిసార్లు ఒత్తిడికి గురవుతారని, తమ ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు డాక్టర్ ఫర్వీన్. కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ప్రెస్ క్లబ్ సభ్యులు, జర్నలిస్టులు పాల్గొన్నారు

# జననం ఎక్కడో.. ఏ కష్టాలు వెంటాడాయో పాపం

## బజారులో ఇంటి గేటుకి ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య

### మృతుని వివరాలు తెలిస్తే కొత్తపేట పోలీసులకు సమాచారం ఇవ్వండి



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కొత్తపేట పోలీసు స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని సుమారు 30 ఏళ్ళ యువకుడు బుధవారం ఉదయం నైజాం గేటు సెంటర్ లో పోర్ మెన్ బంగ్లా ప్రాంతంలో ఓ ఇంటి ఐరన్ గేటుకి టవల్ తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకు న్న సంఘటన వెలుగు చూసింది. పోలీసులు కథనం ప్రకారం విజయవాడ సిటీ, లబ్బీపేట, పైడయ్య వీధి, నందు నివాసం ఉంటున్న మర్రివాడ శ్రీనివాస్ విజయ వాడ సెంట్రల్, 92 సచివాలయం నందు వీఆర్వో గా విధులునిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం 171 సచివాలయంకు ఇంచార్జ్ గా వ్యవహరిస్తున్నాడు. బుధవారం తను విధులలోఉండగా వచ్చిన సమాచారం మేరకు నైజాం గేట్, ఫోర్ మెన్ బంగ్లా కు వెళ్ళే రోడ్డులో ఒక ఇంటిగేట్ కు ఎవరో గుర్తు తెలియని మగ వ్యక్తి ఉరి వేసుకుని చనిపోయాడని శ్రీనివాస్ కి సమాచారం అందింది. దాంతోఆయన వెంటనే అ ప్రదేశమునకు వెళ్ళి చూడగా ఫోర్ మెన్ బంగ్లా రోడ్డు కు వెళ్ళే రోడ్డులో డోర్ నెంబర్ 8-33-145 ఇంటి ముందు గల గేట్ కు సుమారు 30 నుండి 35 మధ్యవయస్సు కలిగిన ఒక గుర్తు తెలియని ఒక మగ వ్యక్తి ఎరుపురంగు ఉన్న కండువాతో ఉరి వేసుకునిచనిపోయి ఉన్నాడని శ్రీనివాస్ పోలీసుకు పిర్యాదు చేసారు. అతని శరీరంపై నలుపు రంగు ప్యాంట్ ధరించి ఉంది. మృతుని పక్కననలుపు, తెలుపు చారలు గల గళ్ళ చొక్కా ఉంది. మృతుని వివరాల గురించి అన్నీ చోట్ల విచారించిగా ఎటువంటి వివరాలు తెలియలేదు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం కోసం ప్రభుత్వం ఆసుపత్రికి తరలించారు. గుర్తు తెలియని వ్యక్తి అనుమానాస్పద మృతి గా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఎక్కడ పుట్టాడో ఎక్కడ పెరిగా డో ఇక్కడ బలవన్మరణానికి పాల్పడిన ఈ మృతుని సమాచారం తెలిస్తే కొత్తపేట పోలీసులకు సమాచారం ఇవ్వాలని సి ఐ ఎస్ చిన కొండలరావు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మండల కేంద్రాల్లో కామన్ ఫెసిలిటీ సెంటర్స్, డ్వాక్రా బజార్లు ఏర్పాటుకు కృషి

## *ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ఎన్టీఆర్ భవన్ లో మండల,అర్బన్ సమాఖ్య అధ్యక్షులతో సమావేశం*





**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలోని అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో వున్న యువతీ యువకులకు వివిధ రకాల స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ కార్యక్రమాల ద్వారా ఉద్యోగ , ఉపాధి అవకాశాలు కల్పించాలని, అలాగే డ్వాక్రా సంఘాల్లో వున్న మహిళలకు కుటీర పరిశ్రమలపై అవగాహన కార్యక్రమాల ద్వారా స్వయం ఉపాధి కల్పించాలని ఎంపీ కేశినేని శివనాథ్ దిశా నిర్దేశం చేశారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో బుధవారం ఎన్టీఆర్ జిల్లాలోని పదహారు మండలాల డ్వాక్రా సంఘాల మండల సమాఖ్య అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో పాటు ఎన్టీఆర్ జిల్లాలోని మున్సిపాలిటీల అర్బన్ సమాఖ్య అధ్యక్షులు, ఆఫీస్ బేరర్స్ తో ఎంపీ కేశినేని శివనాథ్ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో డి.ఆర్.డి.ఎ పి.డి నాంచరరావు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ సీఎం చంద్రబాబు నాయుడు విజన్ ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త తయారు కావాలన్న ఆశయానికి అనుగుణంగా తను ఎన్టీఆర్ జిల్లాలో వికసిత్ పంచాయతీ కార్యక్రమం ద్వారా గ్రామాల పరిపూర్ణ వికాసం కోసం, తద్వారా గ్రామీణా ప్రాంతాల్లో ప్రజల ఆర్థిక అభివృద్ధికి స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు, కుటీర పరిశ్రమలైన బ్యూటీషియన్స్ కోర్స్, మగ్గం వర్క్స్ , కుట్టు మిషన్, ఇస్త్రారాకుల తయారీ , కాటన్ బ్యాగ్స్, పేపర్ బ్యాగ్స్, సోలార్ రూఫ్ టాప్ , సోలార్ డ్రైయర్లు, ప్యాకింగ్ మిషన్ వంటి వాటిల్లో శిక్షణ ఇప్పిస్తామన్నారు., అలాగే కేశినేని ఫౌండేషన్ ద్వారా పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ఈ కృషి ముమ్మరం చేస్తున్నట్లు తెలియజేశారు. ప్రతి మండల కేంద్రంలో కామన్ ఫెసిలిటీ సెంటర్లు ఏర్పాటు చేసి , ఈ సెంటర్స్ లో యువతకు కావాల్సిన స్కిల్ డెవలప్ మెంట్ పై ఇవ్వటం, అలాగే కుటీర పరిశ్రమలపై శిక్షణ కార్యక్రమాలు ఇవ్వటానికి జిల్లా అధికారుల సహాయంతో చర్యలు వేగవంతం చేసినట్లు తెలియజేశారు. అలాగే చదువుకున్న యువతకు జాబ్ మేళాల ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించబడతాయని తెలియజేశారు. అదే విధంగా ఇప్పటికే స్వయం సహాయక సంఘాలు తయారు చేస్తున్న ఉత్పత్తుల అమ్మకాలు, మార్కెటింగ్ కొరకు మండల కేంద్రాల్లో డ్వాక్రా బజార్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు తెలియజేశారు. అదే విధంగా మహిళలు మానసిక ఉల్లాసం కోసం వారి శక్తి సామర్థ్యాలు పెంచటం కోసం, వివిధ పండగల సమయాల్లో ఆటలపోటీలు నిర్వహిస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారత కోసం, పరిపూర్ణ గ్రామాభివృద్ధి కోసం కృతనిశ్చయంతో వున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డ్వాక్రా సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కందుల కల్పన, డ్వాక్రా సంఘాల జిల్లా అర్బన్ అధ్యక్షురాలు కె. మీనాక్షి, ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి ప్రోగ్రామ్ కో ఆర్డినేటర్స్ జి.వి.నరసింహారావు, సొంగా సంజయ్ వర్మ, మండల సమాఖ్య అధ్యక్షులు గద్దె రాజ్యలక్ష్మీ, నాదెండ్ల నాగమణి, కృష్ణవేణి, బొడ్డె జ్యోతి, సి.హెచ్. కృష్ణ వేణి, అరుణ కుమారి, చప్పిడి శ్రీలత, దేవరపల్లి హైమవతి, కొమ్మురి శిరీష, నంద్రు చేబి, ప్రేమకుమారి, రామలక్ష్మీ, పద్మావతి, వెలుగు పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు పి.కరుణ, విజయవాడ పశ్చిమం టి.ఎల్.ఎఫ్ ప్రెసిడెంట్ దుర్గా, విక్టరీ టి.ఎల్.ఎఫ్ త్రివేణీ కూడా పాల్గొన్నారు.

# కేదారేశ్వరపేట పండ్ల మార్కెట్ ను నున్న కు తరలించాలని వినతి



**విజయవాడ పశ్చిమజూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా స్కూల్ బ్యాగులను జోజి నగర్ లోని శ్రీ దుర్గా మల్లేశ్వర యండూరి రామలింగేశ్వర రావు హై స్కూల్ విద్యార్థులకు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు. కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య , పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండూరి శివకృష్ణ కిషోర్, పాఠశాల అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, ప్రధానోపాధ్యాయులు మొగుళ్ళూరి కృష్ణ కుమార్ తదితరులతో కలిసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల ప్రధానదాత యండూరి రామలింగేశ్వర రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండూరి శివకృష్ణ కిషోర్ మాట్లాడుతూ గత 65 ఏళ్లుగాఎస్.డీ.ఎం.వై.ఆర్.ఆర్ పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో నాణ్యమైన విద్యను అందించడంతో పాఠశాల అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు లక్ష్యంతో చదవాలన్నారు. కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నా పథకాన్ని వర్తింపజేస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ద్వారా పశ్చిమ నియోజకవర్గం లోని పాఠశాలలను అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కార్పొరేటర్ బుల్లా విజయ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీకి నున్న హైస్కూల్ విద్యార్థులు ఆరుగురు ఎంపిక













**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ రూరల్ మండలం నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ (ట్రిపుల్ ఐటీ)కి ఎంపికయ్యారు. రాష్ట్రంలో ట్రిపుల్ ఐటీ లో సీటు దక్కడం విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎంతో గర్వంగా చెప్పుకునే రాజీవ్ గాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జి టెక్నాలజీస్ (ఆర్‌జీయూకేటీ) ఇటీవల విడుదల చేసిన మెరిట్ లిస్ట్‌లో మండలంలోని నున్న హైస్కూల్‌కు చెందిన ఆరుగురు విద్యార్థులు ఉన్నారు. ఈ ఏడాది మార్చిలో నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలలో అత్యుత్తమ మార్కులు సాధించిన వీరు ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకోగా, మెరిట్ లిస్ట్‌లో చోటు దక్కింది. పాఠశాలకు చెందిన పీ రాజేష్, కె కారుణ్య, పీ భవ్యశ్రీ, బీ వరుణ్‌తేజ, జీ ప్రణతి, జీ సంధ్యకు ట్రిపుల్ ఐటీ సీట్లు లభించినట్లు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వజ్రాల భూపాల్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం అంకిత భావంతో పని చేస్తుండటం వల్ల పాఠశాల మంచి ఫలితాలను సాధించిందన్నారు. అంతేగాకుండా తొలిసారిగా పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులకు ట్రిపుల్ ఐటీలో సీట్లు లభించడం హర్షణీయమన్నారు. పాఠశాల ఎస్.ఎమ్.సి. కమిటి ఛైర్మన్, వైస్ ఛైర్మన్, సభ్యులు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# ఈ మురుగు కంపునుండి మమ్మల్ని కాపాడండి మహాప్రభో

## *చెరువుల్ని తలిపిస్తున్న ఖాళీ స్థలాలు పందులు కుక్కలు ఈగలు దోమల ఆవాసాలు మారుతున్న ఇళ్ల స్థలాలు*





**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ సరిహద్దుల్లో ఉన్న అంబాపురం పంచాయతీ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో మురుగు నీరు పారుదల చౌకర్యాలు లేక మురికి కూపంలా మారాయి. ముక్యంగా ఒకటో నెంబర్ వార్డులో జనావాసాలు మధ్య ఉన్న ఖాళీ ఇళ్ల స్థలాలు మెరక చెయ్యకుండా అలానే వదిలేయడంతో ఆ స్థలాలు తటాకాలు గా రూపాంతరం చెందాయి. ఆహ్వానం కళ్యాణ మండపం పరిసరాల్లో మురుగు నీరు పారుదల లేకుండా దుర్గంధం వ్యధ జల్లుతోంది. ఎక్కడ సమస్యలు ఉంటే అక్కడకు పరుగులు తీసే గ్రామ పంచాయతీ సర్పంచ్ గండికోట సీతయ్య ఈ ప్రాంతంపై సీతకన్ను వేయడం తో స్థానికులు నరకయాతన పడుతున్నామని వాపోతున్నారు. అయ్యా సీతయ్యా.. మగోడు వినవయ్యా..మురుగు నీటి సమస్య, పందుల సంచారం పై దృష్టి పెట్టి తమపై దయ చూపాలంటూ స్థానికులు సర్పంచ్ సీతయ్య ని వేడుకొంటున్నారు.

# ఎన్డీఏ కార్యాలయంలో దివ్యాంగ మహిళ కు వీల్ చైర్ బహుకరణ



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** 44 వ డివిజన్, లేబర్ కాలనీ కు చెందిన దివ్యాంగురాలు ఆర్ నాగమణి (66) కు టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎమ్ ఎస్ బేగ్, ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ సీనియర్ నేత మైలవరపు దుర్గారావు కూటమి నేతలతో కలిసి ఎన్డీఏ కార్యాలయంలో వీల్ చైర్ ను బహుకరించారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ఆదేశాలతో కేంద్ర సామాజిక న్యాయశాఖ, మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో దీన్ దయాళ్ ఉపాధ్యాయ పథకం ద్వారా వికలాంగులకు ఉపకరణాలను అందజేస్తున్నారు. పశ్చిమ నియోజకవర్గంలోని వికలాంగులను గుర్తించి వారికి పరికరాలు అందేలా ఎన్డీఏ కూటమి నేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. నడవలేని స్థితిలో ఉన్న తనకు వీల్ చైర్ అందించడంతో దివ్యాంగురాలు నాగమణి సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే సుజనాకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు పచ్చవ మల్లికార్జున, అజీజ్, వెంకట స్వామి, పులిచేరి రమేష్ సుజనా మిత్రా కోఆర్డినేటర్లు పాల్గొన్నారు..

# ఎస్.డీ.ఎం.వై.ఆర్.ఆర్ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల పంపిణీ

**కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్**

**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర కిట్లలో భాగంగా స్కూల్ బ్యాగులను జోజి నగర్ లోని శ్రీ దుర్గా మల్లేశ్వర యండూరి రామలింగేశ్వర రావు హై స్కూల్ విద్యార్థులకు పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమినేతలతో కలిసి అందజేశారు. కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య , పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండూరి శివకృష్ణ కిషోర్, పాఠశాల అధ్యక్షులు కొనకళ్ల విద్యాధరరావు, ప్రధానోపాధ్యాయులు మొగుళ్ళూరి కృష్ణ కుమార్ తదితరులతో కలిసి విద్యార్థులకు స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ముందుగా పాఠశాల ప్రధానదాత యండూరి రామలింగేశ్వర రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా పాఠశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యండూరి శివకృష్ణ కిషోర్ మాట్లాడుతూ గత 65 ఏళ్లుగాఎస్.డీ.ఎం.వై.ఆర్.ఆర్ పాఠశాల విద్యార్థులకు సేవా దృక్పథంతో నాణ్యమైన విద్యను అందించడంతో పాఠశాల అన్ని రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధిస్తుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు లక్ష్యంతో చదవాలన్నారు.కార్పొరేటర్ బుల్లా విజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం తల్లికి వందనం పథకాన్ని అమలు చేస్తుందన్నారు. ఎంతమంది పిల్లలు ఉన్నా పథకాన్ని వర్తింపజేస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి సుజనా ఫౌండేషన్ ద్వారా పశ్చిమ నియోజకవర్గం లోని పాఠశాలలను అభివృద్ధి చేస్తూ మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారని విద్యార్థులందరూ కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కార్పొరేటర్ బుల్లా విజయ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి వై ప్రసాద్ ను సత్కరించిన కూటమి నాయకులు



**కైకలూరు జూన్ 25 (వార్త ప్రభ)** స్థానిక మండల పరిధిలోని మండల కేంద్రం కైకలూరు పంచాయతీ కార్యదర్శిగా నూతన బాధ్యతలు స్వీకరించిన యాంద్ర ప్రసాద్ ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల వేసి దుశ్శాలువాతో సత్కరించిన కూటమి నాయకులు జక్కుల విజయ్ కుమార్. అనంతరం విజయ్ మాట్లాడుతూ ఎంతో నిబద్ధతతో, నిత్యం ప్రజల సమస్యల్ని తెలుసుకొని వారి సమస్యల్ని తీరుస్తూ, సేవా గుణం కలిగి అందరి మన్ననలు పొందుతున్న పంచాయితీ కార్యదర్శి వై ప్రసాద్ కైకలూరు పంచాయితీ ఈవో గా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీయే కూటమి నాయకులు మానికొండ రాజారావు, మానికొండ నెలబాలుడు (నాని), అందుగల రాజేష్ (నాని) తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే రాష్ట్ర అభివృద్ధి.. కార్యకర్తలకు గౌరవం సాధ్యం..... నారా లోకేష్

**మంత్రి చేతుల మీదుగా ఉత్తమ కార్యకర్తలకు ప్రశంసా పత్రం.**



**: మచిలీపట్నం జూన్ 25 (వార్తా ప్రభ)**మచిలీపట్నంలో టీడీపీ కార్యకర్తలతో మంత్రి నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఫోటోల కోసమే సేవ చేసే కార్యకర్తలు కాకుండా నిజమైన కార్యకర్తలకు గుర్తించటమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. పిలిచి పదవులిచ్చే సంస్కృతి తెలుగుదేశం పార్టీలో మాత్రమే సాధ్యం అని అన్నారు. పని చేసిన ప్రతిఒక్కరికీ గుర్తింపు ఇచ్చే ఏకైక పార్టీ తెలుగుదేశం మాత్రమే అని టీడీపీ అధికారంలోకి రావడానికి కారణమైన ప్రతి కార్యకర్తను గౌరవించుకుంటాం అని అన్నారు. తెలుగుదేశం పార్టీ తలపెట్టిన భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమమును విజయవంతం చేసిన సందర్భంగా ఉత్తమ కార్యకర్తగా 31 వ యూనిట్ ఇంచార్జ్ వేముల బుజ్జి కు నాగ సతీష్ కు ప్రశంసా పత్రంతో అవార్డు అందించారు. తెలుగుదేశం కార్యకర్తలకు ఎప్పుడూ టీడీపీకి అండగా నిలిచిన కార్యకర్తలకు అండగా ఉంటాను అని లోకేష్ అన్నారు. కార్యకర్తల కోసం ఇంత పెద్ద సభ నిర్వహించిన ఘనత టీడీపీలో మాత్రమే సాధ్యమని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంగాపురం గ్రామ కమిటీ ఎన్నిక

**-అధ్యక్షుడిగా బొల్లారెడ్డి చెన్నారెడ్డి,**



**రెడ్డిగూడెం జూన్ 25 (వార్తా ప్రభ)**:రెడ్డిగూడెం మం డలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎన్నికలను ఆ పార్టీ మండల అధ్యక్షుడు కుప్పిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు. ఎంతో కాలంగా నూతన గ్రామ కమిటీలు లేకుండా ఉండటం వల్ల గ్రామాల్లో ఉన్న పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు, సానుభూతి పరులు కొంత అలసత్వంతో ఉండటం వలన నూతనంగా మండల అధ్యక్షులుగా కుప్పిరెడ్డి వెంకటరెడ్డి నియామకం కావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి , మరియు మైలవరం నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ మంత్రి వర్యులు శ్రీ జోగి రమేష్ ఆదేశాల మేరకు గ్రామాల్లో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రారంభించారు. దానిలో బాగంగా మంగళవారం నాడు సాయంత్రం రంగాపురం గ్రామంలో నూతనంగా గ్రామ కమిటీ ఎన్నిక జరిగింది. రంగాపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుగా బొల్లారెడ్డి చెన్న రెడ్డి , ఉపాధ్యక్షుడు మట్టకోయ సుబ్బారావు , జనరల్ సెక్రటరీ దిరశనపు రాంబాబు, సెక్రటరీగా కారంకుల తిరుపతి రావు, కోశాధికారి ఉమ్మడి లక్ష్మణ్ రావు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డిగూడెం మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు , తదితరులు పాల్గొన్నారు.

## స్వయం సహాయక బృందాల లబ్ధిదారులకు తృప్తి కాంటీన్ కు రుణ మంజూరు లేఖ పంపిణీ

**విజయవాడ పశ్చిమజూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నెల్లూరులో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు పట్టణాభివృద్ధి శాఖ (ఎమ్ ఏ %డ%యు డి ) మంత్రి పొంగూరు నారాయణ ఆద్వర్యం లో ప్రయోగాత్మకంగా ప్రారంభించిన తృప్తి క్యాంటీన్ కు, ప్రజల నుంచి ఆదరణ బాగుండడంతో విశాఖపట్నం, విజయవాడలో మరో నాలుగు క్యాంటీన్లు ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. అందులో భాగంగా బుధవారం సాయంత్రం పంజా సెంటర్ వద్దగల షాది ఖానా దగ్గర తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేసుకునేందుకు స్వయం సహాయక బృందాల లబ్ధిదారులకు రుణ మంజూరు లేఖను పంపిణీ చేశారు. అధికారులు.పట్టణ స్వయం సహాయక సంఘాల సభ్యుల ఉపాధి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న అనేక వినూత్న కార్యక్రమాల్లో తృప్తి క్యాంటీన్ ఒకటి. బ్యాంకుల నుంచి సంఘాలకు పెట్టుబడి నిధి కింద రుణాలు అందించి వాటితో తృప్తి క్యాంటీన్లు ప్రారంభించాలన్నది పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రణాళిక. విజయవాడలో 4 క్యాంటీన్లను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించి కంటెయినర్ల సమీకరణ, కిచెన్ ఎక్విప్మెంట్ మొదలగు ఏర్పాటు చేస్తున్నారు. ఒక్కో క్యాంటీన్ ఏర్పాటుకు రూ. 14.51 లక్షలు అవసరం అవుతుందని అంచనా. జనసమ్మర్ధం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో నగరపాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలంలో స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా వీటిని ఏర్పాటు చేయడము జరుగుతుంది.మిషన్ డైరెక్టర్ ఎన్.తేజ్ భరత్, ఎమ్ ఈ పి ఎమ్ ఏ ,



ఆంధ్రప్రదేశ్ వారు, విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని పంజా సెంటర్, షాదీఖానా సమీపంలోని తృప్తి క్యాంటీన్‌ను సందర్శించారు. భారత ఓవర్సీస్ బ్యాంక్, విజయవాడ ప్రాంతీయ కార్యాలయం ద్వారా తృప్తి క్యాంటీన్ ఎస్ హెచ్ జి మహిళా లబ్దిదారులకు ఋణ మంజూరు లేఖల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయవాడ నగరపాలక సంస్థ, ప్రాజెక్ట్ ఆఫీసరు (యు.సి.డి) పి. వెంకట నారాయణ, ఐ ఓ బి అధికారులు,ఎమ్ ఈ పి ఎమ్ ఏ అధికారులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 అమలు చేస్తాం-నారా లోకేష్.

**మచిలీపట్నం జూన్ 25 (వార్తా ప్రభ)**సుపరిపాలనలో తొలి అడుగు వేశామని ఇచ్చిన హామీలన్నీ పద్ధతి ప్రకారం నిలబెట్టుకుంటూ అందరి మనసులను గెలవాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి ఐటి ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ రియల్ టైం గవర్నెన్స్ శాఖ మంత్రివర్యులు నారా లోకేష్ పేర్కొన్నారుకృష్ణా విశ్వవిద్యాలయంలో జరిగే స్నాతకోత్సవంలో పాల్గొనేందుకు బుధవారం ఉదయం నగరానికి విచ్చేసిన నేపథ్యంలో రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ కు నగరంలోని మూడు స్తంభాల సెంటర్ వద్ద ఘన స్వాగతం లభించింది. రాష్ట్ర కార్మికులు, కర్మాగారాలు బాయిలర్లు బీమా వైద్య సేవల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్, రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు,రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి, పెనమలూరు, పెడన గుడివాడ, పామర్రు శాసనసభ్యులు బోడే ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, వెనిగండ్ల రాము, వర్ల కుమార రాజా, డీసీఎంఎస్ చైర్మన్ బండి రామకృష్ణ, రాష్ట్ర మంత్రివర్యులు లోకేష్ కు మర్యాదపూర్వకంగా పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.తల్లికి వందనం పథకం మహిళా లబ్ధిదారులు బడికి వెళ్లే ప్రతి బిడ్డకు, ఓట్ల కోసం కాదు పిల్లల భవిష్యత్తుకు బాసటగా, ప్రతి బిడ్డ చదవాలి రాష్ట్ర భవిష్యత్తు ప్రగతి బావుట, రేపటి తరాల తలరాతకు తోడుగా తల్లికి వందనం అంటూ ప్రకార్డులను పట్టుకుని పెద్ద ఎత్తున స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ ఇంటికి వస్తానని, మీతో సావధానంగా మాట్లాడతానాని, గత సంవత్సరం మేము ఎలా అధికారంలోకి వచ్చాము వివరిస్తామన్నారు. ఇప్పుడు కొన్ని కార్యక్రమాలు చేశామని, ఇంకా చేయవలసిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు.ప్రజలందరూ కలిసి మమ్మల్ని బంపర్ మెజారిటీతో గెలిపించారని, దేశంలో ఎక్కడా రాని విధంగా 94% సీట్లు గెలిపించిన ఘనత ప్రజలదేనన్నారు. ఇది పార్టీల విజయం కాదని ప్రజల విజయమని ప్రకటించారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15వ తేదీ నుండిఅమలు చేస్తామన్నారు. దీపం పథకం కింద 2 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లను అందజేశామని, మహిళల అభిప్రాయాలను తెలుసుకున్న తర్వాత గ్యాస్ సిలిండర్లు తీసుకున్న తీసుకోకపోయినా ప్రభుత్వం ఇచ్చే రాయితీని వారి బ్యాంకు ఖాతాలోనే జమ చేసేందుకు



నిర్ణయం తీసుకున్నామన్నారు.ఇందులో భాగంగానే వచ్చే జూలై 5 వ తేదీన తల్లిదండ్రులు విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థుల భవిష్యత్తు ఎలా ఉండాలి అనే విషయం పైన చర్చించేందుకు సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. మహిళలందరి దగ్గర ఆశీర్వాదం తీసుకోవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమని అన్నారు.ప్రభుత్వం ఎన్ని చట్టాలు తెచ్చినా సమాజంలో మార్పు రానిదే సాధ్యం కాదన్నారు. మహిళలను, ఆడబిడ్డలను గౌరవించడంపై సమాజంలో మార్పు రావాలంటే మొదట మన ఇంటి నుండే మార్పు మొదలు కావాలన్నారు. ఇంట్లో వాడే భాష మారాలన్నారు. మహిళలను గౌరవించడం తాను తీసుకొస్తానని ఈ కార్యక్రమం పాఠశాల స్థాయి నుండి ప్రారంభిస్తామన్నారు.ఈ అంశాన్ని ఎంతో బాధ్యతగా ముందుకు తీసుకెళ్తామన్నారు.తనకు 24 సంవత్సరాల వయసులోనే బ్రహ్మణి తో పెళ్లయిందని తాను, బ్రహ్మణి ఇంట్లో పనులు సమానంగా చేసుకుంటామన్నారు. ఆమె సహకారం లేనిదే తాను ప్రజాసేవ చేయలేనన్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్రావునిద్రం నేతృత్వంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ, మాజీ ఉపసభాపతి బూరగడ్డ వేదవ్యాస్, డిఇఓ పివిజె రామారావు మెప్మా పీడీ సాయిబాబా ఆర్డిఓ మచిలీపట్నం ఆర్డిఓ కే స్వాతి, మున్సిపల్ కమిషనర్ కే బాపిరాజు, స్థానిక నాయకులు కుంచే నాని తదితర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## విద్యాలయాల బస్సుల్లో పాఠశాలలు, కళాశాలలు

# పిల్లల ప్రయాణం సురక్షితమేనా

- ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ట్రాఫిక్ పోలీసులు
- ఏ అంశాన్ని వదలకుండా అణువణువునా తనిఖీలు




**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడలో పోలీసులు దృష్టి పాఠశాలలు, కళాశాలలు యజమానులు నిర్వహిస్తున్న బస్సులు పై గురిపెట్టారు. పాఠశాలలు స్థాయిలో వేలాది రూపాయలు, కళాశాల స్థాయిలో లక్షలాది హృదయాలు పెట్టి చదువు "కొంటున్న" విద్యార్థులను తమ తమ విద్యాలయాల్లో చేర్పించాలని అన్ని రకాలుగా ఆధునిక చౌకర్యాలు ఉన్నాయని అలాగే గుమ్మముందుకే వచ్చే స్కూల్ బస్సు, కాలేజీ బస్సు చౌకర్యాలు ఉన్నాయని ఆకట్టుకొనే విద్యాలయాల యజమానులు పిల్లలు సంక్షేమం కోసం, వారి సురక్షిత రాకపోకలు కోసం తీసుకొంటున్న చర్యలు పై బుధవారం నగర వ్యాప్తంగా ట్రాఫిక్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. పోలీసు కమిషనర్ రాజశేఖర్





బాబు ఆదేశాలు మేరకు ట్రాఫిక్ ఏ డి సి పి ప్రసన్న కుమార్ పర్యవేక్షణ లో వెస్ట్ డివిజన్ ఏ సి పి రామచంద్రరావు టీమ్ వన్ ట్రాఫిక్ సి ఐ ఉమామహేశ్వరరావు, భవానిపురం సెక్టార్ సి ఐ ఎమ్ సురేష్, ఆర్ ఎస్ ఐ బి శ్రీధర్, ఎస్ ఐ లు శివరామకృష్ణ, ఆంజనేయులు, ట్రాఫిక్ సిబ్బంది స్కూళ్ళు,కళాశాలు బస్సులకు అణువణువునా తనిఖీ లు నిర్వహించారు. పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని, అలాగే గొల్లపూడి పరిధిలోని అన్ని విద్యాలయలు కలిపి సుమారు 50 బస్సులు ఉన్నాయి. కొత్తపేట ప్రాంతంలో కె బి ఎన్, పొట్టి శ్రీరాములు ఇంజినీరింగ్ కళాశాలల బస్సులు, అలాగే గొల్లపూడి ప్రాంతంలో ఎస్ ఆర్ కళాశాల, చైతన్య కళాశాల, చిట్టినగర్ ప్రాంతాల్లోని ప్రైవేటు విద్యాలయాల బస్సులను తనిఖీ చేశారు. ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లు, టూల్ కిట్స్,ఎమర్జెన్సీ డోర్స్, ఫైర్ గన్స్, బ్రేక్ సిస్టమ్ పనితీరు, అస్సలు ఆ వాహనాలు జీవిత కాల నిబంధనలు లోబడే నడువుతున్నారా..కాలం చెల్లిన వాహనాలు తిప్పుతున్నారా అనే అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే డ్రైవర్ ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్ ఫోర్సులో ఉందా లేదా... డ్రైవర్ కి కంటిచూపు సరిగ్గా ఉందా లేదా పరీక్షించారు. అలాగే ప్రతి బసుకి సైడ్ అద్దాలు వద్ద ఐరన్ గ్రిల్స్ గట్టిగా ఉన్నాయా చివరకు బస్సులు ఎక్కి దిగేప్పుడు మెట్లు సురక్షితంగా ఉన్నాయో లేదో తనిఖీలు నిర్వహించారు.

## కూల్చి వేసిన ఇంటికి ప్రత్యామ్నాయం చూపించాలని మహిళ లోకేష్ సభలో నినాదాలు.



**: మచిలీపట్నం జూన్ 25 (వార్తా ప్రభ)**మచిలీపట్నం విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ పర్యటన సందర్భంగా మూడు స్తంభాల సెంటర్లో తల్లికి వందనం లబ్ధిదారులు ఉద్దేశించి మాట్లాడుతున్న సమయంలో అక్కడకు వచ్చిన కొంతమంది మహిళలు ఇల్లు ఇవ్వాలి అంటూ నినాదాలు చేసినట్లు తెలుస్తోంది. ఇటీవల కాలంలో మూడో డివిజన్ ఒక నిరుపేద మహిళ ఇల్లు కూల్చివేయడంతో ఆమె విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వస్తున్నాడని తెలుసుకొని మూడు స్తంభాల సెంటర్ కు చేరుకుంది. ఆమెతోపాటు ఇంకొ మహిళలు లోకేష్ మాట్లాడుతూ ఉండగా మున్సిపల్ అధికారులు అక్రమంగా కూల్చివేసిన ఇల్లుకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరారు. అక్కడ ఆ మహిళల మాటలు వీడియోలో వినిపించాయి.

## సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలించిన ఎమ్మెల్యే కార్యాలయం కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈనెల 27న విజయవాడ పశ్చిమ నియోజవర్గంలో పర్యటించనున్న దృష్ట్యా పర్యటన ఏర్పాట్లను బుధవారం ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఇస్కాన్ విజయవాడ ప్రెసిడెంట్ చక్రధరి దాస్ ప్రభుజి, పతిత పావన్ దాస్ ప్రభుజి, కృష్ణ ప్రేమ దాస్ ప్రభుజి లతో కలిసి పరిశీలించారు. ఇస్కాన్ రథయాత్ర 2025 ఊరేగింపులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీతారా లేబర్ కాలనీ గ్రౌండ్స్ లో ప్రారంభించనున్న జగన్నాథ రథయాత్రలో పాల్గొంటారు. ఈ నేపథ్యంలో ఇస్కాన్ విజయవాడ ప్రెసిడెంట్ చక్రధరి దాస్ ప్రభుజి తో కలిసి కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ పరిశీలించి సంబంధిత అధికారులకు సలహాలను సూచనలు అందించారు. పకడ్బంది ఏర్పాట్లు చేయాలని, ఎటువంటి ఇబ్బందులు జరగకుండా చూసుకోవాలని ప్రత్తిపాటి శ్రీధర్ పోలీసులను కోరారు.

## జులై 5వ తేదీన జాతీయ లోక్ అదాలత్

**కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి**



**మచిలీపట్నం జూన్ 25 (వార్తా ప్రభ)**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుత్తాల గోపి ఆదేశాలనుసారం న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రామకృష్ణయ్య ఆధ్వర్యంలో జాతీయ లోక్ ఆదాలత్ నిర్వహించనున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లా నూజివీడు కైకలూరు కోర్టు పరిధిలో జులై 5వ తేదీన జాతీయ లోక్ అదరత్ నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా రాజీ పడదగిన కేసులు చెక్ బౌన్స్ కేసులో మోటర్ వాహనాల ప్రమాదాల కేసులో, ఇన్సూరెన్స్,క్లైమ్ లు అన్ని సివిల్ తరహా కేసులను రాజీ చేసుకోవచ్చు అని అన్నారు. కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. మచిలీపట్నం విజయవాడ గుడివాడ నూజివీడు నందిగామ అవనిగడ్డ కైకలూరు గన్నవరం తిరువూరు జగ్గయ్యపేట బంటుమిల్లి మైలవరం ఉయ్యూరు మొవ్వ కోర్టుల ఆవరణంలో జాతీయ అదాలత్ నిర్వహిస్తున్నామన్నారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన జిల్లా వైసీపీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డిఎన్ఆర్.

**కైకలూరు జూన్ 25 (వార్తా ప్రభ)** ఈరోజు ఉదయం తాడేపల్లి వైయస్ఆర్సీపీ పార్టీ ఆఫీసులో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొని, జగన్మోహన్ రెడ్డి ని కలిసిన ఏలూరు జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు,కైకలూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు, వైయస్ఆర్సీపీ రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు జక్కంపూడి రాజా.



# రేపటి నుంచి ఆషాఢ మాసం బోనాలు..!!

● గోల్కొండ అమ్మవారికి మొదటి బోనం ● వచ్చే నెల 21 వరకు జాతర ఉత్సవాలు
● సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళికి పట్టు వస్త్రాలు సమర్పించనున్న సీఎం



**హైదరాబాద్ జూన్ 25 (వార్తా ప్రభ)** ఉత్సవాలు గురువారం గోల్కొండ శ్రీ జగదాంబ అమ్మవారికి సమర్పించే మొదటి బోనంతో ప్రారంభమవుతున్నాయి. జూలై 13న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి కి భక్తులు బోనాలు సమర్పించనున్నారు. జూలై 20న పాతబ స్తీతో పాటు నగరంలో అంగరంగ వైభవంగా బోనాల జాతర ఉత్సవాలు జరగనున్నాయి. జూలై 21న పాతబస్తీలో భక్తిశ్రద్ధలతో అమ్మవారి సామూ హిక ఘటాల ఊరేగింపు, తదనంతరం మారు బోనంతో ఈసారి ఆషాఢ మాసం బోనాల జాతర ఉత్సవాలు ముగియనున్నాయి. ఉత్సవాలకు ప్రభుత్వం రూ.20 కోట్ల నిధులను ఇప్పటికే మం జూరు చేసింది. పాతబస్తీలో నిర్వహించే బోనాల జాతరకు మరో రూ.10 కోట్ల నిధులను అదనంగా కేటాయించాలని భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ ప్రతినిధులు దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కోరారు.

**బంగారు బోనమెత్తనున్న శ్యామల, నిషా క్రాంతి, అవిక** ఉత్సవాల్లో భాగంగా సప్త మాతృకల– సప్త బంగారు బోనం పూజా కార్యక్రమాలను కన్నుల పండువగా నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహ కాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ సిద్ధమైంది. కాగా.. ఈసారి బంగారు బోనం ఏడు గుళ్లకు కాకుండా.. కేవలం మూడు దేవాలయాలకు మాత్రమే పరిమి తమవుతోంది. గోల్కొండ జగదాంబ అమ్మవా రితో పాటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు, బల్కంపేట ఎల్లమ్మ తల్లికి నిషా క్రాం తి బంగారు బోనాన్ని సమర్పించనుంది. ఇక విజ యవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లికి జోగిని శ్యామల బంగారు బోనాన్ని ఎత్తనుండగా... మరో జోగిని అవికా పెద్దమ్మ తల్లి, చార్మినార్, లాల్ దర్వాజా అమ్మవార్లకు బంగారు బోనాలు ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ నిర్వహకుల ద్వారా సమర్పించనున్నారు.

**బంగారు బోనం షెడ్యూల్ ఇలా..**: జూన్ 26న గోల్కొండ అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఈసారి ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సప్తమాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగం గా గోల్కొండ ఆ మ్మవారికి మొదటి బోనం సమర్పించనున్నారు. : భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ తరపున శ్రీ జగదాంబికా అమ్మవా రికి పట్టు వస్త్రాలతో పాటు బంగారు పాత్రలో మొదటి బోనాన్ని సమర్పించనున్నారు. 29న విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారికి 2వ బంగారు బోనం..జులై 2న బల్కంపేట అమ్మవారికి మూడో బంగారు బోసం జూలై 4 న, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి నాలుగో బోనం జూలై 10న సికింద్రాబాద్ ఉజ్జయిని మహం కాళి అమ్మవారికి 5వ, బంగారు బోనం.. 15న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి ఆరో బంగారు బోనం: జూలై 17న లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారికి చివరి 7వ బంగారు బోనం సమర్పించనున్నారు.

# మెరుగైన వైద్యం కోసం ఎన్డీఏ కార్యాలయంలో ఎల్. ఓ.సీ అందజేత



**విజయవాడ పశ్చిమ జూన్ 25 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కూటమి నేతలతో కలిసి అందించిన ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ఎమ్మెల్యే సుజనా చౌదరి సౌజన్యంతో మంజూరైన ఎల్. ఓ. సీ.( లెటర్ ఆఫ్ క్రెడిట్) పత్రాన్ని భవానిపురం ఎన్డీఏ కార్యాలయంలో పశ్చిమ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు. 45 వ డివిజన్ రామ రాజ్య నగర్ కు చెందిన బండి వనజాక్షి (71) హృద్రోగం తో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్డీఏ కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేశారు.రూ 6 లక్షల ఎల్.ఓ.సీ మంజూరు కావడంతో బాధితురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.త్వరితగతిన ఎల్.ఓ. సీ మంజూరు చేసిన ఎమ్మెల్యే సుజనా చౌదరి కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారుఎన్డీఏ కూటమి నేతలు యేదుపాటి రామయ్య, పత్తి నాగేశ్వరరావు, పడాల గంగాధర్, బొల్లేపల్లి కోటేశ్వరరావు, సుజనా మిత్రా కోఆర్డినేటర్లు సప్పా శ్రీనివాస్, కొల్లి దుర్గారావు, తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు చేతి రాత అభివృద్ధి అధ్యయనం పై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ ప్రధానం.

**పీహెచ్డీ అందుకున్న జోస్యుల ఫణి శివ రామ్.**



**మచిలీపట్నం జూన్ 25 (వార్తా ప్రభ)** కృష్ణ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన స్నాతకోత్సవ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్య ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా మచిలీపట్నం కృష్ణ యూనివర్సిటీ లో లోతైన అభ్యసన విధానం ద్వారా చేతితో రాసిన తెలుగు అక్షరాల గుర్తింపు వ్యవస్థ రూపకల్పన అభివృద్ధి పై పీహెచ్డీ చేసిన జోస్యుల ఫణి శివ రామ్ కు బుధవారం కృష్ణ యూనివర్సిటీ అంబేద్కర్ భవనంలో అల్లూరి సీతారామరాజు ఆడిటోరియంలో పీహెచ్డీ ప్రధానం చేశారు.మచిలీపట్నం కు చెందిన జోస్యుల ఫణి శివ రామ్ నిరుపేద కుటుంబంలో జన్మించి అంచలంచలుగా ఎదిగి హైదరాబాద్ విప్రో కంపెనీలో ఉద్యోగం చేస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకొని తన జన్మించిన సొంత పట్టణంలో బంధువులు , కుటుంబ సభ్యుల మధ్యలో పీహెచ్డీ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చేతి రాత ప్రత్యేక గుర్తింపు, అభివృద్ధిపై డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అందుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. బాల్యం, విద్యాభ్యాసం మచిలీపట్నంలో పూర్తి పూర్తి చేశానన్నారు. ఇదే పట్టణంలో మరల అందరి మధ్యలో కృష్ణ యూనివర్సిటీ లో పిహెచ్డి అందుకోవడం గర్వంగా ఉందన్నారు.


# షేర్ మొహమ్మద్ పేట మరియు అన్నవరం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం




**జగ్గయ్యపేట జూన్ 25 (వార్తప్రభ)** మండలంలోని షేర్ మొహమ్మద్ పేట మరియు అన్నవరం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహి ంచడం జరిగింది. ఈ కార్యక్రమం లో జగ్గయ్యపేట ఏ డి ఏ భవాని మాట్లాడు తూ ఖరీఫ్ సీజను కు కావాల్సిన విత్తనాలు, ఎరువులు సిద్ధంగా ఉన్నా యని తెలియచేసారు. జగ్గాయ్యపేట అగ్రి లాబ్ లో రైతులు ఉచితంగా విత్తనాలు, ఎరువులు పరీక్ష చేయించు కోవచ్చని తెలియచేసారు. ప్రస్తుతం ప్రత్తి, వరి విత్తనాలు వేసేటప్పుడు చేయవలసిన యాజమాన్య పద్ధతులు తెలియచేసారు. రైతులు అందరూ విత్తనాలు బిల్స్ జాగ్రత్తగా ఉంచుకోవాలని సూచించారు.ఇప్పటికే ఆర్ ఎస్ కె ల ద్వారా పచ్చిరొట్ట విత్తనాలు, వరి విత్తనాలు సరఫరా చేశామని తెలియచేసారు.ఈ కార్యక్రమం లో ఏవో వరలక్ష్మి,ఎహ్ ఓ నీలిమ, ఆర్ఎస్ కె సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

# అంతరిక్ష చరిత్రలో కొత్త అధ్యాయం

● రోదసిలోకి బయలుదేరిన శుభాంశు శుక్లా ● భారత్ మళ్లీ అంతరిక్షంలోకి...జై హింద్! ● ప్రయోగానికి ముందు శుభాంశు శుక్లా ట్వీట్







భారత అంతరిక్ష చరిత్రలో మరో కొత్త అధ్యాయం మొదలైంది. విశ్వవినువీధుల్లో దేశ కీర్తిపతాక రెపరెపలాడే మధురఘట్టం ఆవిష్కృతమైంది. కోట్లమంది భారతీయుల ఆకాంక్షలు, శు భాశీస్సులను గుండెల నిండా నింపుకొని మన వ్యోమగామి శుభాంశు శుక్లా రోదసిలోకి పయనమయ్యారు. ఆయనతో కలిసి మరో ముగ్గురు వ్యోమగాములను తీసుకుని యాక్సియం-4 నింగిలోకి దూసుకెళ్లింది. భారత వ్యోమగామి శు భాంశు శుక్లా బుధవారం రోదసిలోకి బయల్దేరారు. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్ నుంచి ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఫ్లోరిడాలోని నాసా కెన్నెడీ స్పేస్‌సెంటర్‌లో బుధవారం మధ్యాహ్నం 12:01 గంటలకు (భారత కాలమానం ప్రకారం) చేపట్టిన ఫాల్కన్ 9 రాకెట్ ప్రయోగం విజయవంతంగా అంతరిక్షంలోకి వెళ్లింది. కొద్ది క్షణాల తర్వాత రాకెట్ నుంచి వీరి క్యాప్సుల్ విడిపోయి ఐఎస్ఎస్ దిశగా ప్రయాణం కొనసాగించింది. అమెరికాకు చెందిన వాణిజ్య అంతరిక్ష సంస్థ 'యాక్సియం స్పేస్' ఈ మిషన్‌ను చేపట్టింది. భారత రోదసి పరిశోధన సంస్థ (ఇస్రో), అమెరికా అంతరిక్ష సంస్థ (నాసా), ఐరోపా అంతరిక్ష సంస్థ (ఈఎస్ఏ)లు ఇందులో భాగస్వామ్యం వహించాయి. శుభాంశు శుక్లాతో పాటు మిషన్ కమాండర్ పెగ్గీ విట్సన్ (అమెరికా), స్పెషలిస్టులు టిబర్ కపు (హంగరీ), స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కీ– విస్నియెస్కీ (పోలండ్) రోదసిలోకి వెళ్లారు. ఈ ప్రయోగంలో శుభాంశు మిషన్ పైలట్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతరిక్షంలో ఆయనను 'శుక్స్'గా పిలవనున్నారు. వీరు 28 గంటల ప్రయాణం తర్వాత భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) చేరుకుంటారు. గురువారం సాయంత్రం 4.30 గంటలకు (భారత కాలమానం ప్రకారం) వీరి వ్యోమనౌక ఐఎస్ఎస్‌తో అనుసంధానం అవుతుంది. ఐఎస్ఎస్‌లో శుభాంశు బృందం 14 రోజుల పాటు ఉంటుంది. భారరహిత స్థితిలో పలు ప్రయోగాలు నిర్వహించడంతో పాటు ప్రధాని నరేంద్ర మోడీ పాఠశాల విద్యార్థులు, ఇతరులతో అక్కడినుంచి ముచ్చటిస్తారు. ఇస్రో తరపున ఏడు ప్రయోగాలు : ఈ ప్రయాణం ద్వారా శుభాంశు గడించే అనుభవం.. 2027లో చేపట్టే స్వీయ మానవసహిత యాత్ర గగన్‌యాన్‌కు ఉపయోగపడుతుందని ఇస్రో చెబుతోంది. ఐఎస్–ఎస్‌లో శుభాంశు ఇస్రో తరపున ఏడు ప్రయోగాలు నిర్వహిస్తారు. దీర్ఘకాల రోదసి యాత్రల సమయంలో పోషకాహారం, జీవనాధార వ్యవస్థల విషయంలో ముందడుగు వేయడానికి ఉద్దేశించిన ప్రయోగం కూడా ఇందులో ఉంది. భారరహిత స్థితి వల్ల ఎముకలు, కండరాలు, గుండె, రక్తనాళాలు, రోగనిరోధక వ్యవస్థపై ప్రభావాన్ని శోధిస్తారు. నాసా నిర్వహించే ఐదు ఉమ్మడి అధ్యయనాల్లో శుభాంశు పాల్గొంటారు. మొత్తం మీద యాక్సియం-4 వ్యోమగాములు 31 దేశాలకు చెందిన 60 శాస్త్రీయ ప్రయోగాలను నిర్వహిస్తారు. తద్వారా ఐఎస్ఎస్‌లో ఒకే మిషన్‌లో అత్యధిక సంఖ్యలో ప్రయోగాలు చేపట్టినట్లవుతుంది. ఈ ప్రయోగంతో 41 ఏళ్ల తర్వాత మన వ్యోమగామి ఒకరు రోదసిలో భారరహిత స్థితిలో తేలియాడబోతున్నారు. అంతకు ముందు 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ కార్యక్రమం కింద సోయుజ్ టి–11 వ్యోమనౌకలో రాకేశ్‌శర్మ అంతరిక్షంలోకి వెళ్లి వచ్చారు. ఆ తర్వాత భారత పౌరుడొకరు రోదసియానం చేయడం మళ్లీ ఇప్పుడే. రోదసియాత్రకు ముందు విన్న పాట ఇదే : వ్యోమనౌకలోకి వెళ్లడానికి ముందు శుభాంశు తనకు ఎంతో ఇష్టమైన పాటను విన్నారు. గతేడాది విడుదలైన 'ఫైటర్' సినిమాలోని 'వందేమాతరం' అనే పాట శుభాంశు శుక్లాకు చాలా ఇష్టమట. అందుకే, రోదసిలోకి వెళ్లేముందు ఈ పాటనే ఆయన విన్నారు. "విజయం అనేది ప్రతి భారతీయుడి నరనరాల్లో ఉంటుంది. మన పరాక్రమానికి శత్రువు కూడా సెల్యూట్ చేస్తాడు" అంటూ సాగే ఈ పాట దేశభక్తిని రగిలిస్తుంది. ప్రముఖ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ రూపొందించిన 'ఫైటర్' సినిమాలో బాలీవుడ్ నటీనటులు హృతిక్ రోషన్, దీపికా పదుకొణె, అనిల్‌కపూర్ తదితరులు నటించారు. బంకింగ్ చంద్ర ఛటర్జీ రాసిన లిరిక్స్‌ను రీమిక్స్ చేసి రూపొందించిన 'వందేమాతరం' పాటను విశాల్ దద్లానీ పాడారు. సాధారణంగా వ్యోమగాములు రోదసియాత్ర చేపట్టే ముందు వారికి ఇష్టమైన సంగీతం వినడం నాసాలో కొంతకాలంగా వస్తోన్న ఆనవాయితీ. ఎలాంటి కంగారుపడకుండా మిషన్‌పై దృష్టిపెట్టేందుకు ఇలా మ్యూజిక్ వింటారు. ఒత్తిడిని తగ్గించేందుకు సంగీతం శక్తిమంతమైన సాధనం అని పలు అధ్యయనాల్లోనూ తేలిన సంగతి తెలిసిందే. ప్రయోగానికి ముందు శుభాంశు శుక్లా ట్వీట్ : "భారత్ మళ్లీ అంతరిక్షంలోకి వస్తోంది, జై హింద్!" అంటూ భారత వ్యోమగామి శుభాంశు శు క్లా తన చారిత్రక అంతరిక్ష యాత్రకు ముందు ఉద్వేగభరితంగా పేర్కొన్నారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) వెళ్లనున్న తొలి భారతీయుడిగా, అంతరిక్షంలో అడుగుపెట్టనున్న రెండో భారతీయుడిగా ఆయన చరిత్ర సృష్టించనున్నారు. ఈ సందర్భంగా శుక్లా తన భార్య కామ్నాకు ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "నా అద్భుతమైన భాగస్వామి కామ్నాకు ప్రత్యేక ధన్యవాదాలు. నువ్వు లేకుండా ఇదంతా సాధ్యమయ్యేది కాదు. అంతకన్నా ముఖ్యంగా దీనికి ఏ విలువా ఉండేది కాదు" అని ఆయన పేర్కొన్నారు. గాజు గోడకు చెరోవైపు ఉండి వీడ్కోలు చెప్పుకుంటున్న ఫొటోను కూడా ఆయన పంచుకున్నారు. .యాక్సియమ్ స్పేస్ సంస్థ, నాసా, స్పేస్‌ఎక్స్‌ల సహకారంతో ఈ యాత్రను నిర్వహిస్తోంది. ఈ యాత్రలో విభిన్న దేశాలకు చెందిన అంతర్జాతీయ సిబ్బంది పాలుపంచుకుంటున్నారు. వాణిజ్య, ప్రపంచ అంతరిక్ష పరిశోధనలో ఇది ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. ఈ యాత్రలో శు భాంశు శుక్లా పైలట్‌గా వ్యవహరించనుండగా, అమెరికాకు చెందిన పెగ్గీ విట్సన్ కమాండర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తారు. 1984లో రాకేశ్ శర్మ తర్వాత అంతరిక్షంలోకి వెళ్తున్న రెండో భారతీయుడిగా శుక్లా నిలవనున్నారు. పోలాండ్‌కు చెందిన స్లావోస్జ్ ఉజ్నాన్స్కి–విస్నియెస్కి, హంగేరీకి చెందిన టిబోర్ కాపు మిషన్ స్పెషలిస్టులుగా ఈ బృందంలో ఉన్నారు.



**- ఇస్కా రాజేష్ బాబు**

**93973 99298**

# గచ్చిబౌలి ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పెట్టడం పట్ల హర్షం

***తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ దుర్గారాణి***



**కూకట్ పల్లి,జూన్ 25(వార్తాప్రభ)** ఈ నెల 28న ప్రారంభించబోతున్న కొండాపూర్ నుండి గచ్చిబౌలి ఫ్లైఓవర్ కు దివంగత కార్మిక నేత, మాజీ కార్మిక శాఖ మంత్రి, మాజీ సీఎల్పీ నేత పబ్బతిరెడ్డి జనార్దనరెడ్డి పేరు పెట్టడం పట్ల తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు ఎ. దుర్గారాణి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గరిబోళ్ల బిడ్డ, పీజేఆర్ కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తుంచి, ఆయన 1995 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష నాయకుడిగా కేవలం 26 మంది ఎమ్మెల్యేల సహకారంతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో ప్రజా సమస్యలపై అలుపెరుగ ని పోరాటం చేసి ఏలూరు స్కాం, ఇమాక్స్ థియేటర్ ల్యాండ్, తెలంగాణ ప్రాంత సమస్యలపై పెద్దమనుషుల ఒప్పందం, ముల్కి నిబంధనలు, 610.జి.ఓ., పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులరిటీ, ఆలమట్టి డ్యామ్ ఎత్తు, హైదరాబాద్ జంట నాగరాలకు కృష్ణా నీళ్లు, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ నగరానికి మెట్రో ట్రైన్ అవశ్యకతను గుర్తించి ఢిల్లీకి వెళ్లి మెట్రో పితామహుడు శ్రీధరన్ కలిసి మెట్రో కావాలని పోరాటం, అనేక మంది పేద ప్రజలకు హైదరాబాద్ నగరం లో పట్టాలు ఇప్పించడం ఇలా అనేక సమస్యలపై స్వపక్షం పైన, విపక్షమైన ప్రజాల పక్షాన పోరాటం చేసిన గొప్ప నాయకుడు పీజేఆర్ గచ్చిబౌలి కు ఫ్లై ఓవర్ కు పీజేఆర్ పేరు పెట్టడం వల్ల వారికి నిజమైన నివాళి అన్నారు. . ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలి నుంచి కూడా పీజేఆర్ పోరాట పటిమను, ప్రజలతో ఆయన మెలిగిన తీరును సందర్భం వచ్చినప్పుడల్ల ప్రశంసిస్తూనే ఉన్నారని గుర్తు చేశారు. హైదరాబాద్ అంటే పీజేఆర్, పీజేఆర్ అంటే హైదరాబాద్ అనే స్థాయికి వారు వెళ్లారని, పేద ప్రజల గుండెల్లో వారు చిరస్తాయి గా నిలిచిపోయారు. తెలంగాణా వచ్చిన తరువాత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ఆయనను పట్టించు కోలేదని, కానీ ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తుమన్నారు. పీజేఆర్ చేసిన పోరాటాలకు గుర్తుగా అయన పేరు చరిత్రలో నిలిచి పోతుందన్నారు.

# మద్యానికి బానిసైన బైక్ ల దొంగల అరెస్టు



**శేరిలింగంపల్లి,జూన్ 25 (వార్తాప్రభ)**:శేరిలింగంపల్లి సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో బైక్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను మియాపూర్ పోలీసులు రట్టు చేశారు.కేసుకు సంబంధించిన వివరాలను మాదాపూర్ జోన్ అడిషనల్ డీసీపీ ఉదయ్ కుమార్ మియాపూర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వెల్లడించారు. చదువు మానేసి మద్యానికి బానిసగా మారిన నలుగురు శ్రీకాంత్,కుంభ వెంకటేశ్వర్లు,నల్లగొండ వేణు,ఎరువా గంగాధర్ లు చోరీల బాట పట్టారు.ఆయా కాలనీలో హ్యాండిల్ లాక్ లేని ద్విచక్ర వాహనాలే వీళ్ళ టార్గెట్ చేసుకొని చోరీలకు పాల్పడుతున్నారు.చోరీ చేసిన ద్విచక్ర వాహనాలను పక్కా రాష్ట్రం ఆంధ్రా ప్రదేశ్ కు తీసుకెళ్లి అమ్మేస్తున్నారు..అదేవిధంగా వాహనాల విడిభాగాలను కుడా అమ్ముతున్నారు.నిందితులపై కమిషనరేట్ పరిధిలోని బేగంపేట్,కే.పి.హెచ్.బి, చందానగర్,మాదాపూర్, మియాపూర్ పోలీస్ స్టేషన్ లలో పలు కేసులు నమోదు అయ్యాయి.రూ.30 లక్షల విలువైన 15 బైక్ లను స్వాధీనం చేసుకొని 4 గురు నిందితులను రిమాండ్ కు తరలించినట్లు డీసీపీ తెలిపారు..

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం..

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,**



**జవహర్ నగర్, జూన్ 25:(వార్తా ప్రభ)** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కు చెందిన గొల్లపల్లి లత, ఇటీవల అనారోగ్యానికి గురయ్యారు. చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి సహకారంతో సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 60,000 వేల రూపాయల చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసిన బిజెపి నాయకులు కోటప్రోలు కృష్ణ.



**: ముదినేపల్లి జూన్ 25 (వార్త ప్రభ)** ఈరోజు ఏలూరు లో జరిగిన ఎమర్జెన్సీ డే ( చీకటి దినోత్సవం) విధించి 50 సంవత్సరాలు పూర్తి ఐన సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి సమావేశంలో ముఖ్య వక్తగా పాల్గొనటానికి వచ్చిన రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి భారతీయ జనతా పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు సత్య కుమార్ యాదవ్ ని ఏలూరు కలపరు టోల్గేట్ వద్ద స్వాగతం పలికిన భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ.

# అనిల్ కు ఆర్థిక సహాయం

**రాజాం, జూన్ 25 (వార్తా ప్రభ)** పట్టణం చెందిన ఉరిటి అనిల్ కుమార్ (28) స్నేహం అసోసియేషన్ ద్వారా 34116/ఆర్థిక సాయం అసోసియేషన్ కన్వీనర్ అంబికా కోటేశ్వరరావు, కో కన్వీనర్ కొత్త సాయి ప్రశాంత్ కుమార్ అందజేశారు. హైదరాబాదులో యశోద హాస్పిటల్ గుండెకు శాస్త్ర చికిత్స నిమిత్తం సుమారు 20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు అంచనా వేశారు. అనిల్ కుమార్ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రంగా ఉండడంతో రాజాం పట్టణ శిష్టకర ణ సంఘం అధ్యక్షులు పక్కి వాసు వివరించారు. దీంతో అసోసియేషన్ సభ్యులందరూ కలిసి ఆర్థిక సహాయాన్ని సమకూర్చారు. ఈ కార్యక్రమంలో స్నేహం సభ్యులు ఉల్లాకుల నీలకంఠేశ్వర యాదవ్,పట్టణ శిష్టకర ణ సంఘం సభ్యులు ఉరిటి సురేంద్ర కుమార్, కల్లేపిల్లి శ్రీనివాసరావు, నాగేంద్ర, బలివాడ నాగేశ్వరరావు, శ్రీకర్ తదితరులు పాల్గొన్నారు.



# వెలగలేరు హైస్కూల్ కాలనీలో డ్రైనేజీ సమస్యకు పరిష్కారం

## "వార్తాప్రభ" కథనానికి స్పందన







8 వార్తాప్రభ

వెలగలేరు హైస్కూల్ కాలనీలో పడకేసిన పారిశుధ్యం

● కాలనీవాసులను పట్టిపీడిస్తున్న డ్రైనేజీ సమస్య ● డ్రైనేజీ సమస్య కు శాశ్వతంగా పరిష్కారం చూపించాలంటున్న కాలనీ వాసులు

**జి.కొండూరు,జూన్ 25 (వార్తాప్రభ) :** మండలంలోని వెలగలేరు గ్రామ శివారు హై స్కూల్ కాలనీలో ఎట్టకేలకు గ్రామ పంచాయతీ అధికారులు డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. ఈ నెల 24 వ తేదీ మంగళవారం వార్తా ప్రభ దినపత్రికలో ప్రచురించిన"వెలగలేరు హైస్కూల్ కాలనీలో పడకేసిన పారిశుధ్యం" కథనానికి పంచాయతీరాజ్ అధికారులు స్పందిం చారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి సత్యబాబు గ్రామ పెద్దల సహకారంతో బుధవారం ఉదయం జేసిబి (ప్రొక్లైన్)ఏర్పాటు చేసి కాలనీలో నిల్వ ఉన్న మురుగునీటిని బయటకు పంపేందుకు ప్రత్యేకంగా డ్రైనేజి తీయించారు.డ్రైనేజీ వాటర్ ఎప్పటికప్పుడు బయటకు వెళ్లేందు కు కాలనీలోని ప్రధాన సిమెంట్ రోడ్డుకు ఆర్ అండ్ బి రహదారికి మధ్య తూములు ఏర్పాటు చేశారు.మురుగునీరు పోయేందుకు ఆర్ అండ్ బి రహదారి పక్కగా కొంత దూరం వరకు కాలువ తీశారు.డ్రైనేజీ సమస్యను కొంతమేర పరిష్కరించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో కల్తీ మద్యం తయారీ కేంద్రాలపై భారీ దాడులు

**- మూడు కేంద్రాలు కూల్చివేత, కీలక నిందితుల అరెస్టు**





**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో కల్తీ మద్యం తయారీ, పంపిణీ నెట్‌వర్క్‌లపై, ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారులు భారీ దాడులు నిర్వహించారు. వేర్వేరు బృందాలతో నిర్వహించిన ఈ దాడులలో పశ్చిమ గోదావరి, కోనసీమ, అనకాపల్లి జిల్లాలోని మూడు అక్రమ మద్యం తయారీ కేంద్రాలను కూల్చివేయడంతో పాటు, పెద్ద మొత్తంలో కల్తీ మద్యం, ముడి పదార్థాలు, యంత్రాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో కీలక నిందితులతో సహా అనేకమందిని అరెస్టు చేశారు. అబ్కారీ శాఖ ప్రధాన కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా ఆదేశాల మేరకు కమిషనర్ నిశాంత్ కుమార్, డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో ఈ దాడులు నిర్వహించారు. అమలాపురం, కాకినాడ ఎక్సైజ్ అధికారులు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని అల్లవరం మండలం కోమరగిరిపట్నం గ్రామంలో జరిగిన భారీ కల్తీ మద్యం తయారీ యూనిట్‌పై దాడి చేశారు. ఈ దాడిలో 1,065 లీటర్ల స్పిరిట్, "ఎసి బ్లాక్" అనే లేబుల్‌తో ఉన్న 125 పెట్ బాటిల్స్, సీలింగ్ యంత్రం, నకిలీ క్యాప్స్, లేబుల్స్, తయారీలో ఉపయోగించే కరమెల్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనలో నేరేడుమిల్లి సుబ్రహ్మణ్యం, చావ్వకుల ప్రేమ్‌కుమార్ సహా ఎనిమిది మంది అరెస్టయ్యారు. కోనసీమ దాడిలో అరెస్టు అయిన నిందితుల నుండి వచ్చిన సమాచారంతో, అధికారులు పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మరో అక్రమ మద్యం తయారీ యూనిట్‌పై దాడి నిర్వహించారు. ఈ దాడిలో రెక్టిఫైడ్ స్పిరిట్, గ్లిసరిన్, కరమెల్, ఆర్టిఫిషియల్ ఫ్లేవరింగ్ ఏజెంట్స్‌తో పాటు సీలింగ్ యంత్రం, ఖాళీ ప్లాస్టిక్ బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న పులి రోషణి శీతల్ , బొర్ర సత్య అప్పారావు అరెస్టయ్యారు. మరో ప్రత్యేక ఆపరేషన్‌లో అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలోని శ్రీరాంపురం–కేశవరాం రోడ్డు సమీపంలోని కొబ్బరి తోట, చెబ్రోలు వద్ద విజయలక్ష్మీ ట్రేడర్స్ గోదాంలో కల్తీ మద్యం పంపిణీ నెట్‌వర్క్‌ను అధికారులు బహిర్గతం చేశారు. 1,247 నిప్ బాటిల్స్, మోటార్ సైకిళ్లు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో రాపర్తి అప్పారావు, గణసాల శేషారావు వంటి నలుగురు అరెస్టయ్యారు.

**కొనసాగుతున్న దర్యాప్తు..** ప్రధాన కార్యదర్శి ముకేష్ కుమార్ మీనా మార్గదర్శకంలో, కల్తీ మద్యం తయారీకి ఉపయోగించిన ముడి పదార్థాలు, యంత్రాలు, నకిలీ బ్రాండ్ లేబుల్స్ మూలాలను గుర్తించే దిశగా దర్యాప్తు జరుగుతోంది. కమిషనర్ నిశాంత్ కుమార్, డైరెక్టర్ రాహుల్ దేవ్ శర్మ పర్యవేక్షణలో, మిగిలిన నిందితుల కోసం గాలిస్తున్నారు. ప్రజారోగ్యానికి హానికరమైన ఈ అక్రమ చర్యలను అరికట్టడంలో ప్రభుత్వం కఠిన వైఖరిని ప్రదర్శించింది. ఈ తరహా అక్రమ కార్యకలాపాలపై నిఘాను కొనసాగిస్తామని ఎక్సైజ్ శాఖ స్పష్టం చేసింది.

# యోగాంధ్ర విజయసారథి కృష్ణబాబు!

● కృష్ణబాబు కృషిని కొనియాడిన వైద్య ఉద్యోగుల సంఘ నేత జీ.వీ.వీ.ప్రసాద్



**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే విశాఖ 'యోగాంధ్ర' కార్యక్రమం గిన్నీస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు దక్కించుకోవడానికి ఆ కార్యక్రమ కార్యనిర్వాహక కమిటీ కన్వీనర్, వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మొవ్వ తిరుమల కృష్ణబాబు పడ్డా శ్రమ, కృషే కారణమని ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ కాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జీ.వీ.వీ.ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం వెలగపూడి సచివాలయంలో యోగాంధ్ర విజయసారథి కృష్ణబాబును స్వయంగా కలిసి ప్రసాద్ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తోటి ఉద్యోగులతో కలిసి కృష్ణబాబును ఘనంగా సత్కరించారు. మీ ఉత్సాహం.. కృషి... అందరికి ప్రేరణగా నిలిచి, ఒకే లక్ష్యంతో అందరం ఏకమైతే ఏదైనా సాధించగలమని యోగాంధ్ర గిన్నిస్ రికార్డ్ ప్రత్యక్షంగా నిరూపించిందని కృష్ణబాబును ప్రసాద్ కొనియాడారు. వైద్య ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి కృష్ణబాబుతో పాటు ఆ శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ కూడా ఈ యోగాంధ్ర కార్యక్రమ విజయం కోసం ప్రతిష్టగా తీసుకోవడంతో వైద్య ఆరోగ్య శాఖ ఉద్యోగులు రాష్ట్రం నలుమూలల నుంచి వెల్లువలా విశాఖపట్నానికి ఎంతో ఉత్సాహంగా తరలివెళ్లి అంకితభావంతో పనిచేశారన్నారు.

**ఉద్యోగాలు కోల్పోయిన ఆరోగ్యసహాయకులు సైతం...** వైద్య ఆరోగ్య శాఖలో ఉద్యోగాలు కోల్పోయిన ఆరోగ్యసహాయకులు సైతం స్వచ్ఛంద్దంగా విశాఖ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఉచితరీతిన సేవలు అందించారని ఆ ఉద్యోగుల సంఘ నాయకులు జీ.వీ.వీ.ప్రసాద్ తెలియజేసారు. మెరిట్ లో వున్నా తమకు ప్రభుత్వం, వైద్యారోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి ఇచ్చిన మాట మేరకు తమకు తప్పకుండా న్యాయం జరిగి, తిరిగి ఉద్యోగాల్లోకి వస్తామనే నమ్మకం విశ్వాసంతోనే ఏడు నెలలుగా వారంతా ఎదురుచూస్తున్నారని ప్రసాద్ చెప్పారు. అందరి ఆరోగ్యం కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా యోగాంధ్రను నిర్వహించి సక్సస్ అయిన ప్రభుత్వం అందరితో పాటు తమకూ తప్పక న్యాయం చేస్తుందని, ఈ విషయాలతోనే యోగాంధ్ర విజేత కృష్ణబాబును కలిసి తమ గోడును వెళ్ళబోసుకున్నామని వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ తోపాటు గుడిపూడి అప్పారావు, బొబ్బా వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల ల బలో పేతం డెమొక్రటిక్,పి.ఆర్.టి.యు,లక్ష్యం..

● ఇది పిఆర్సి ఉద్యమం కాదు.... ● ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ ఉద్యమం......

● డాక్టర్ డి.శ్రీను, రాష్ట్ర అధ్యక్షులు డెమొక్రటిక్ పి.ఆర్.టి.యు,ఆంధ్ర ప్రదేశ్






**విజయవాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాల లను బలో పేతం చేయడానికి వాటిలో అందిస్తున్న సౌకర్యాలను సమాజం లో అన్ని వర్గాల వారికి తెలియజేయడానికి డెమొక్రటిక్ పీఆర్టీయూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యం లో ప్రతి సంవత్సరం బడి బాట కార్యక్రమాన్ని ఒక విద్యా చైతన్య ఉద్యమం లా నిర్వహిస్తు న్నామని డెమొక్రటిక్, పి.ఆర్.టి.యు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు. డాక్టర్ డి శ్రీను అన్నారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా, విజయవాడ సిటీ, లోని ఏదో ఒక ప్రాంతం లో పర్యటిస్తూ ప్రభుత్వ పాఠశాల ల లోని డిజిటల్ విద్యా విధానం. అత్యున్నత అర్హతలు కలిగిన క్వాలిఫైడ్ టీచర్లు ఇంగ్లీష్ మీడియం బోధన విశాలమైన క్రీడా ప్రాంగణంలో వివిధ ఆటలలో శిక్షణ వంటి అంశాలను. సామాన్య ప్రజా నీకానికి వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్లు పెంచడానికి నైతిక బాధ్యతతో సంఘ పక్షాన కృషి చేస్తున్నా మన్నారు. గత 14 సంవత్సరాలు గా ఉపాధ్యాయ సేవాదళ్ పేరు తో ఎన్నో విద్యా సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని త్వర లో ప్రభుత్వ పాఠశాలల విజయ భేరి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తద్వారా ప్రభుత్వ పాఠశాలలు సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి అడ్మిషన్ సంఖ్య పెంచుతామన్నారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడే ఈ కార్యక్రమాల్లో ఎన్టీఆర్ జిల్లా శాఖ అధ్యక్షులు డాక్టర్ పి.నాగరాజు ప్రధాన కార్యదర్శి కోటా సుందర్రావు. వర్కింగ్ ప్రెసిడెంట్ అర్చన శ్రీనివాస్ వివిధ మండల నాయకులు పాల్గొంటున్నారనీ తెలిపారు.

# ఎయన్ఆర్ లో డిపాజిటర్ ఎడ్యుకేషన్ పై అవగాహన సదస్సు

● ఆర్బీఐ వారి సహకారంతో ఆర్టిడ్స్ (కట్టేవరం, తెనాలి) ఆధ్వర్యంలో ● పెదపరుపూడి మం॥లో డిపాజిటర్ ఎడ్యుకేషన్ పై అవగాహన వర్క్ షాప్





**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పెదపరుపూడి మండలంలోని ఏఎన్ఆర్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో డిపాజిటర్ ఎడ్యుకేషన్ అవగాహన వర్క్ షాపు ఆర్టిడ్స్ (సమీకృత గ్రామీణ గిరిజనాభివృద్ధి సేవా సంస్థ, కట్టేవరం, తెనాలి) మరియు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొదటి రిసోర్స్ పర్సన్గా రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ బి. భిక్ష రావు పాల్గొని, ఆర్బీఐ నియమాలు, ప్రభుత్వ పథకాలు, లోన్లు, సబ్సిడీ లోన్లు, బ్యాంక్ ఖాతాల నిర్వహణ వంటి అంశాలపై విద్యార్థులకు సమగ్ర అవగాహన కల్పించారు. విద్యార్థులతో ప్రత్యక్ష ఇంటరాక్షన్ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేశారు. మరో రిసోర్స్ పర్సన్ మాజీ బ్యాంక్ మేనేజర్ పి.వి.రమణ మాట్లాడుతూ డిపాజిటర్ల హక్కులు, బ్యాంకు మోసాలు, డిజిటల్ దుర్వినియోగాలు, కె.వై సి. మాడ్యూల్, పొదుపు ప్రాముఖ్యత, డార్మెంట్ ఖాతాల ప్రమాదాలు, మహిళల స్వయం సహాయక సంఘాలు, మైక్రోఫైనాన్స్ భీమా పథకాలు, అటల్ పెన్షన్ యోజన, విద్యార్థులకు డిజిటల్ మోసాల ప్రమాదాలు, క్రెడిట్ స్కోర్, విద్యాసంస్థల పథకాలు, రైతులకు పంట రుణాలు, పీఎం కిసాన్, పంటల బీమా తదితర అంశాలపై విపులంగా వివరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఏఎన్ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ యువత బ్యాంకింగ్ వ్యవస్థ పట్ల అవగాహన కలిగి ఉండటం అత్యంత అవసరం అని, డిజిటల్ ప్రపంచంలో మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలాగే ప్రభుత్వ పథకాలు, ఖాతాల నిర్వహణ, పొదుపు అలవాట్లు ప్రతి విద్యార్థికి తప్పనిసరిగా తెలుసుకోవాలని పేర్కొన్నారు. ఇందులో భాగంగా కలాజథా బృందం విద్యార్థుల కోసం ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించింది, దీని ద్వారా డిపాజిటర్ల హక్కులు, బ్యాంకింగ్ అవగాహన, డిజిటల్ మోసాలపై ప్రజ్ఞను కలిగించే సందేశాత్మక అంశాలను వినోదాత్మకంగా సమర్పించారు. ఈ సందర్భంగా ఆర్టిడ్స్ కార్యదర్శి యర్రు సాంబశివరావు గారు మీడియాతో మాట్లాడుతూ డిపాజిటర్లకు వారి హక్కులు, రక్షణ చర్యలు గురించి గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం అని తెలిపి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. డాక్టర్ యస్ శ్రీనివాస్, ప్రొఫెసర్, టీ జె పి యస్ కళాశాల వారు ప్రత్యేక అతిథిగా విచ్చేసి ఫైనాన్షియల్ అవేర్నెస్ పైన చక్కని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బిఎస్.ఎస్.పద్మజ, కామర్స్ అధ్యాపకులు యమ్ కళ్యాణి, బి ప్రసన్నకుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన అవసరం

● డిపాజిటర్ల లీటరసీ ప్రోగ్రాంలో వక్తలు






**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** బ్యాంకింగ్ రంగంలో అనూహ్యంగా వస్తున్న మార్పులపైనా జరుగుతున్న సైబర్ నేరాల పైనా ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవడం అత్యవసరమని యూనియన్ బ్యాంకు విశ్రాంత మేనేజర్ వసుధ బసవేశ్వర రావు స్పష్టం చేసారు. స్థానిక కే టి ఆర్ మహిళా కళాశాల లో సమీకృత గ్రామీణ గిరిజనాభివృద్ధి సంస్థ (ఆర్టిడ్స్ తెనాలి) రిజర్వు బ్యాంకు సౌజన్యంతో అధ్యాపకులు విద్యార్థులకు లకు బుధవారం అవగాహనా సదస్సును ఏర్పాటు చేసింది. ఈ సభలో ఆయన ప్రసంగిస్తూ బ్యాంకు వ్యవహారాలను జరిపేటప్పుడు, బ్యాంకు లోనైనా బయట నైనా అప్రమత్తత తో మెలగాలన్నారు. సక్రమంగా బ్యాంకు లను వినియోగించుకుంటూ బ్యాంకు తో పాటు ఎదగవచ్చన్నారు. తెలిసి కొన్ని తెలియక కొన్ని జరిగే ఏటీమ్, డిజిటల్ పేమెంట్స్, వ్యవహారాలు సైబర్ నేరాలు విషయం లో అత్యంత మెలకువ తో ఉండాలన్నారు. ఉదయం జరిగిన సదస్సులో గుంటూరు టి జే కళాశాలకు చెందిన ప్రొఫెసర్ డా. శ్రీనివాస్ ప్రసంగిస్తూ పొదుపు ఆవశ్యకత, ఖాతాలు తెరవడం, రుణాలు తీసుకుని చెల్లించడం, ఇన్సూరెన్సు పథకాలు, ఇతర సోషల్ సెక్యూరిటీ స్కీం లు, పెట్టుబడులు జాగ్రత్తలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. తొలుత కళాశాల కార్యదర్శి కరెస్పాండంట్ పర్వతనేని నిర్మల సదస్సును ప్రారంభించారు. విద్యార్థులు విద్యార్థి దశలోనే పొదుపు అలవరచుకుని ఖాతాలను నిర్వహించడం నేర్వాలన్నారు. ఆర్బీఐ వారి సహకారంతో సదస్సు నిర్వహించిన ఆర్టిడ్స్ (కట్టేవరం, తెనాలి) కార్యదర్శి యర్రు సాంబశివరావు సంస్థ కార్యక్రమాలను వివరించారు. ఆర్టిడ్స్ ప్రతినిధి బి. భిక్ష రావు మాట్లాడుతూ డిపాజిటర్లకు వారి హక్కులు, రక్షణ చర్యలు గురించి గ్రామీణ స్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. విద్యార్థులతో ప్రత్యక్ష ఇంటరాక్షన్ ద్వారా వారి సందేహాలను నివృత్తి చేశారు. చివరిగా పాల్గొన్న విద్యార్థులకి సర్టిఫికెట్ లను ప్రధానం చేశారు. పెద్ద సంఖ్యలో విద్యార్థుల, అధ్యాపకులు పాల్గొన్నారు.

# గుడివాడ లోని గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించండి..

**-కళింగ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు**



**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** బుధవారం రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్‌గా ఎన్నికైన గోనుగుంట్ల కోటేశ్వరావును గుంటూరు లోని ఆయ న కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన కళింగ కార్పొరేట్ స్టేట్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు శుభాకాంక్షలు తెలియజేసి సత్కారం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం వ్యవస్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావు స్వంత నియోజకవర్గమైన గుడివాడ నియోజకవర్గ గ్రంథాలయాల అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందించాలని డైరెక్టర్ మజ్జాడ నాగరాజు కోటేశ్వరావుని కోరారు. ఆయన సానుకూలంగా స్పందిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను గ్రంథాలయ ఉద్యోగుల సహకారంతో అన్ని గంధ్రాలయా లను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తాననన్నారు. ఇందు లకు గాను స్పందించినందుకు నాగరాజు కృతజ్ఞతలు తెలియజేశారు.

# 10,000 ఆర్థిక సహకారం అందించిన హనుమాన్ జంక్షన్ మానవత



**హనుమాన్ జంక్షన్,జూన్ 25 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం వేలేరు గ్రామానికి చెందిన కండపు ప్రభాకర రావు కు ప్లేట్లెట్స్ కంటి న్యూగా ఎక్కించుకో వలసిన అవసరం ఏర్పడింది. ఈ విషయం మానవత స్వచ్ఛంద సేవా సంస్థ దృష్టికి రావటంతో బుధవారం ఏలూరు రోడ్ లోని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యాలయంలో ప్రభాకర రావు కు 10,000 వేల రూపాయలు మానవత ఆధ్వర్యంలో అందించారు. మానవత సంస్థ నుండి 5,000 రూపాయలు, తిరుమల పాండురంగ విఠల్ జ్ఞాపకార్థం కొయ్యలగూడెం వాసి పరసాయి మోహన్ దీప్ సి.ఏ, 5,000 వేల రూపాయలు మొత్తం 10,000 రూపాయలు ప్రభాకర్ రావుకు వైద్య ఖర్చులు నిమిత్తం అందించారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత,మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బాణాల నరసింహారావు, పాబోలు గణేష్ బాబు ,జె.వి.వి, సత్యన్నారాయణ, ఘంటా సత్యన్నారాయణ, ఘంటా ఇందిరాదేవి,వేగిరెడ్డి సూర్యనారాయణ, కొట్నాని రామచంద్రరావు,పి.వి. చలం,కూరెళ్ల సుబ్బాచారి , చెక్కా సుబ్బారావు ,బెజవాడ శ్రీరామ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఉన్మాదమే జగన్ నైజం

**- జనసేన నేత సందు పవన్**



**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** బుధవారం జనసేన నాయకులు సందు పవన్ కార్యాలయంలో జరిగిన పాత్రికేయ సమావేశంలో ఐదు సంవత్సరాల పరిపాలించిన జగన్ దారుణంగా ఓడిపోయినా ఇంకా పశ్చాత్తాపం లేకుండా అదే ఉన్మాదాన్ని ప్రవర్తిస్తూ జనాలను ఇబ్బంది పెడుతున్నారు అంటూ సందు పవన్ అన్నారు. రాష్ట్రంలో దురదృష్టం ఏంటంటే ఒక ముఖ్యమంత్రి గా పని చేసిన వ్యక్తి ఒక పార్టీని నడుపు తున్న అధ్యక్షుడు మానవత్వం లేకుండా ప్రజల ప్రాణాల కంటే రాజకీయాలకు ప్రాధాన్యత ఇస్తున్నాడు, హింసకు దిగుతున్నాడు ఇది మరింత దాస్టికం.. తన కారు కింద పడి చనిపోయిన సింగయ్య పై జగన్మోహన్ రెడ్డి కనికరం లేకపోగా శవ రాజకీయాలు చేస్తూ మను షుల ప్రాణాలతో చలగాటమాడుతున్న దుర్మార్గుడు అని వారన్నారు. జగన్ తన ప్రచారం మోజులో తన కారు క్రింద దళితుడు తలను తొక్కుకుంటూ నిర్దాక్షిణ్యంగా రోడ్డు మీద ఈడ్చుకుంటూ వెళ్లినా కూడా స్పందించే మానవత్వం లేని వ్యక్తి ఈ రాష్ట్రంలో ఉండటం మన దౌర్భా గ్యం అని సందు పవన్ అన్నారు. ఇక్కడ పరిస్థితి చూస్తే కారు కింద పడిన సింగయ్యను ముళ్ళపదలోకి లాగేసి రప్ప రప్ప నరుకుడు అంటూ వైసిపి వారి ఉన్మాదాన్ని చూపిస్తున్నారు. ఇది జగన్మోహన్ రెడ్డి చేసిన హత్య అనడంలో తప్పులేదు, ఈ నేర ప్రవృత్తికి వారి వైసీపీ నాయకులు అద్దం పడుతున్నారు. ఎన్ని శవరాజకీయాలు చేసినా జగన్మోహన్ రెడ్డి మళ్లీ అధికారంలోకి రావడం వైసీపీ వాళ్ళ పగటికలే అని ఎద్దేవా చేశారు. 2029 లోను 2034 లోను కూటమి ప్రభుత్వం అధికారం లోనే ఉంటుందని ఇకనైనా జగన్మోహన్ రెడ్డి యొక్క నేర వైఖరి రాజకీయానికి స్వస్తి చెప్పాలని లేకుంటే ఈసారి ఎమ్మెల్యేగా కూడా గెలిచే పరిస్థితి లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సయ్యద్ నజీర్, వంగలపూడి రాము, లోయ ప్రసాద్, కంది కొండ దుర్గ, బురిడీ శాంతి నాయుడు, గుళ్లపల్లి నాగబాబు, బండారు నోబుల్ నాయుడు, సీతాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నూతన బోర్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్



**నందిగామ,జూన్ 25 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, స్థానిక శాసన సభ్యురాలు, తంగిరాల సౌమ్య ఆదేశానుసారం పట్టణ పరిధిలోని 11 వ వార్డు , చాపల మార్కెట్ వద్ద నూతనంగా నిర్మిస్తున్న బోర్లను కూటమి నేతలతో కలసి మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి ప్రారంభించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ కృష్ణకుమారి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పాలనలో నందిగామ పట్టణం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుందన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి లోటులో ఉన్న ఎమ్మెల్యే చొరవతో కూటమి ప్రభుత్వం అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేస్తుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్..

● ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి ● రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదీ ● సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, జూన్ 25 (వార్తాప్రభ) :** విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని.. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు. దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.. చీకటి రోజులు రానివ్వం.. రానివ్వం, చేయిచేయి కలుపుతాం.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం.. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఎమర్జెన్సీ నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని.. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్.. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

**చీకటి రోజులు రాకూడదని గొంతెత్తుదాం: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**

ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయిచేయి కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని, దురదృష్టవశాత్తు ఎమర్జెన్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్యవాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖరబాబు అన్నారు. రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని.. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్‌ఎస్‌ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అధికారి ఎస్‌ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

# కృష్ణ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషకరమైన విషయం : ఎమ్మెల్యే రాము

● గవర్నర్ అబ్దుల్ నజీర్ కు గౌరవ స్వాగతం పలికిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..

● కరచాలనం చేసి, ఎమ్మెల్యే రాము భుజం తడుతూ మాట్లాడిన మంత్రి లోకేష్..







**గుడివాడ,జూన్ 25 (వార్తాప్రభ) :** కృష్ణాజిల్లా మచిలీపట్నంలో బుధవారం జరిగిన కృష్ణ యూనివర్సిటీ స్నాతకోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పాల్గొన్నారు. మంత్రులు నారా లోకేష్, ఇన్చార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్, మంత్రి కొల్లు రవీంద్ర, సహచార ఎమ్మెల్యేలు, అధికార ప్రముఖులతో కలిసి వేడుకలకు ఎమ్మెల్యే రాము హాజరయ్యారు. ముందుగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గౌరవ స్వాగతం పలికారు. యూనివర్సిటీ వద్ద ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఏపీఎస్‌ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు.. అధికార ప్రముఖులతో కలిసి గవర్నర్ నజీర్ కు అభివాదాలు చేస్తూ ఎమ్మెల్యే రాము స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంతో ఘనంగా జరుగుతున్న కృష్ణ యూనివర్సిటీ స్నాతకొచ్చవ వేడుకలో పాల్గొనడం గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము సంతోషకరమైన విషయం అన్నారు.

**గుడివాడ ఎమ్మెల్యే రాముకు మంత్రి లోకేష్ ఆత్మీయ పలకరింపు.. :** మచిలీపట్నం పర్యటనకు వెళ్తున్న నారా లోకేష్ కు నిమ్మకూరులో ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము,వర్ల కుమార్ రాజా, తెలుగు తమ్ముళ్లు ఘన స్వాగతం పలికారు. తొలుత ఎన్టీఆర్ స్వగృహం నిమ్మకూరులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తో కలిసి, లోకేష్‌కు ఎమ్మెల్యే రాము ఏపుష్పగుచ్ఛాలు అభినందనలతో అందజేసారు. అలాగే గజ మాలలతో తెలుగు తమ్ముళ్లు స్వాగతం పలుకగా, నిమ్మకూరు ఆడపడుచులు మంగళ హారతులిచ్చారు. అందరూ బాగున్నారా అంటూ నిమ్మకూరు గ్రామస్తులు, టిడిపి శ్రేణులను లోకేష్ కుశల ప్రశ్నలడిగారు. ముఖ్యంగా కరచాలనం చేసి, ఎమ్మెల్యే రాము భుజం తడుతూ మాట్లాడిన మంత్రి లోకేష్.. చెయ్యి పట్టుకుంటూ, భుజం తడుతూ ఎమ్మెల్యే రాము, కుమార్ రాజా, నిమ్మకూరు గ్రామస్తులను ఆత్మీయంగా లోకేష్ పలకరించారు. లోకేష్ వెంట ర్యాలీగా ఎమ్మెల్యేలు తెలుగు తమ్ముళ్లు మచిలీపట్నం తరలివెళ్లారు.

# 20 వసంతాలు పూర్తి చేసుకున్న మార్షల్ హై స్కూల్






**సామర్లకోట,జూన్ 25 (వార్తాప్రభ) :** సామర్లకోట మండలం మాధవ పట్నం గ్రామంలో గత 2005 నుండి ప్రారంభించి ఇప్పటికి 20 సంవత్సరాలు పూర్తయిందని కరస్పాండెంట్ వల్లూరి నోవాహు,ప్రిన్సిపల్ వల్లూరి మంజుల అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధన అందిస్తూ మార్షల్ స్కూల్ విద్యా రంగంలో ముందుకు దూసుకుపోతుందని తెలిపారు.అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేయటం వలన విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థానాలు అధిరోహించడం జరుగుతుందని అన్నారు. మంచి దృక్పథంతో ప్రారంభించిన మార్షల్ హై స్కూల్.ఈ రోజున 20 వసంతాలు పూర్తి చేసుకుందని ఈ సందర్భంగా 2024-2025 సంవత్సరంలో పదో తరగతి అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థికి రూ.4000 నగదు బహుమతి, మార్షల్ స్కూల్ జ్ఞాపికలు ఏపీ శెట్టి బలిజ కార్పొరేషన్ డైరెక్టరు పెంకే వెంకటేష్ బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు మేడిశెట్టి వెంకటరమణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా అందజేసారు.అలాగే స్కూలు ప్రారంభించిన నాటి నుండి వారితో పాటుగా ఉన్న అధ్యాపకులను జ్ఞాపికలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పిల్లలు పిల్లలు తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# డ్రగ్స్ మహమ్మారికి వ్యతిరేకంగా..

● యువతకు స్ఫూర్తి దాయకంగా 'వెస్టన్‌లవ్ సినిమా...







**మైలవరం,జూన్ 25 (వార్తాప్రభ) :** యువత సన్మార్గంలో పయనించాలి. లేకపోతే వారి భవిష్యత్తుతోపాటుగా దేశ భవిష్యత్తు కూడా నాశనం అవుతుంది. అందుకే యువతను సన్మార్గంలో వెళ్లేలా ప్రోత్సహించేలా మా సినిమా సాగుతుంది. సమాజ రుగ్మతగా మారి యువతను అథోపాతాళంలోకి నెట్టేస్తున్న డ్రగ్స్ మహమ్మారి భారి నుంచి యువతను రక్షించేందుకు గాను మేము 'వెస్టన్ లవ్' సినిమా తీస్తున్నాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వాల సహాయ సహకారాలతో ఈ సినిమా తీయటానికి పూనుకున్నామని నిర్మాతలు రావి సౌజన్య, కాకర్ల ఎంఆర్ తెలిపారు. వివరాలు వారి మాటల్లోనే...

**సరదాగా మొదలు పెడతారు..** ఆ తర్వాత అదే అలవాటుగా మార్చేసుకుంటారు. ఆపై మత్తులో జోగుతుంటారు. అందుకే టీనేజ్ పిల్లలు డ్రగ్స్ వైపు ఎలా మొగ్గు చూపుతున్నారు? వాటికి కారణాలేంటీ? ఆ తర్వాత తలెత్తే పరిణామాలేమిటి? అనే ఇతివృత్తంతో మేము 'వెస్టన్ లవ్' సినిమాను తెరకెక్కిస్తున్నాం. ప్రధానంగా కుటుంబాల్లో నెగెటివ్ వాతావరణం ఉండకూడదు. తల్లిదండ్రులు ఘర్షణతో ఉన్నా పిల్లలతో మంచి అనుబంధం ఏర్పర్చుకోకపోయినా, ఆత్మీయంగా వారితో సమయం గడపకపోయినా భ్రష్ట సాంగత్యాల్లోకి పిల్లలు వెళ్తుంటారు. సరదా షికార్లు, స్లీప్ ఓవర్ల సమయంలో సరదా కొద్దీ సీనియర్లో, స్నేహితులో డ్రగ్స్ ఇస్తుంటారు. ఇవి తీసుకున్నాక ఇంకా ఎన్ని రకాల డ్రగ్స్ ఉన్నాయో వెతుకులాట సాగిస్తారు. ఇక అంతటితో వారి చదువు, ఆరోగ్యం, ఏకాగ్రత, వ్యక్తిత్వం మొత్తం ధ్వంసమైపోతాయి. తల్లిదండ్రులు మందలిస్తే ఇంట్లో నుంచి బయటకు వెళ్లిపోతాం అంటుంటారు. అందుకే 'సమాజానికి మంచి సందేశం ఇవ్వాలనే లక్ష్యంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాం. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రులు నారా చంద్రబాబునాయుడు, రేవంత్‌రెడ్డి, ఏపి ఉపముఖ్యమంత్రి కె.పవన్ కళ్యాణ్‌ల ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని రుగ్మతలను రూపుమాపేందుకు మా వంతుగా డ్రగ్స్ కు వ్యతిరేకంగా యువతను మాదక ద్రవ్యాల నుంచి కాపాడాలనే లక్ష్యంతో డ్రగ్స్ వల్ల కల్గే దుష్ఫలితాల ను తెలియజేస్తున్నాం. మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన పిల్లలు ఆ తర్వాత జీవితంలో ఎలాంటి సమస్యలను ఎదుర్కొంటారు, సమాజానికి ఎంత భారంగా మారుతారు, కుటుంబాలకు ఎంత ఇబ్బందికరంగా తయారవుతారనేది తెలియజేయబోతున్నాం. మా సినిమా అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. టీనేజ్ యువత ప్రేమలు, మెచ్యూరిటీ లేకపోతే వచ్చే ఇబ్బందులు గురించి బాగా వివరిస్తున్నాం' అని నిర్మాతలు రావి సౌజన్య, కాకర్ల ఎంఆర్ తెలిపారు. వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ బ్యానర్‌పై 'కాకర్ల ఎంఆర్' కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా 'వెస్టన్ లవ్'. కథానాయకుడిగా రావి రామ్‌చరణ్, కథానాయికగా మాహి నటిస్తున్నారు. విష్ణుశ్రీ, సత్య, పవన్, సుమన్, అశోక్‌కుమార్, రవిప్రకాష్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. సినిమాటోగ్రఫీ పిఎల్‌కె రెడ్డి. సంగీతం ప్రమోద్ పులిగిల్ల, ఎడిటర్‌గా నందమూరి హరి వ్యవహరిస్తున్నారు. ఈ సినిమాలో మొత్తం 7 పాటలు ఉన్నాయి. రావి రామ్‌చరణ్ అద్భుత నటన ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్ సాంస్కృతిక విభాగం కన్వీనర్, జనసేన రాష్ట్ర నాయకురాలు రావి సౌజన్య కుమారుడే రామ్‌చరణ్. అతడికి జోడీగా కథానాయికగా మాహి నటిస్తున్నారు. బెంగుళూరులో బీటెక్ పూర్తిచేసిన రామ్‌చరణ్ ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనిచేస్తున్నారు. రావి సౌజన్య, కాకర్ల ఎంఆర్ నిర్మాతలు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ విజయవాడ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతోంది.విజయవాడ కుర్రాడు రావి రామ్‌చరణ్ టాలీవుడ్‌లోకి అరంగ్రేటం ఎగురేశారు. వారాహి ఆర్ట్స్ అండ్ శక్తి క్రియేషన్స్ బ్యానర్‌పై 'కాకర్ల ఎంఆర్' కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో 'వెస్టన్ లవ్' తెరకెక్కుతోంది. క్లాస్, మాస్ టచ్‌తో రామ్‌చరణ్ నటనా విన్యాసం అద్భుతంగా సాగుతోంది. సరికొత్తగా యాక్షన్‌తోపాటుగా పాటలు, ఫైట్లలో తన నటనా కౌశలాన్ని ప్రదర్శిస్తున్నారు.

# కొండపల్లికి అమృత్ 2.0 పథకంలో రూ.57.12 కోట్లు మంజూరు

- మీడియా సమావేశంలో వివరాలు తెలిపిన మున్సిపల్ చైర్మన్ చిట్టిబాబు, వైస్ చైర్మన్లు శ్రీనివాసరావు, శ్రీలక్ష్మి



**ఇబ్రహీంపట్నం, జూన్ 25 (వార్తాప్రభ) :** కొండపల్లి పట్టణ ప్రజల తాగునీటి కష్టాలు తీర్చేందుకు అమృత్ 2.0 పథకంలో రూ.57.12 కోట్లు మంజూరైనట్లు మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు తెలిపారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొండపల్లి, ఇబ్రహీంపట్నంలో ఇంటింటికీ కుళాయి ఇవ్వాలనే 45 సంవత్సరాల కల ఈ పథకం ద్వారా త్వరలో సాకారం కాబోతుందన్నారు. మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) కృషితో ఐదేళ్ల నిర్వహణకు ఈ పథకంలో నిధులు మంజూరయ్యాయని చెప్పారు. ఈ నెల 26 నుంచి జూలై 28 వరకు టెండర్లకు అప్లికేషన్లు తీసుకుంటారని తెలిపారు. రెండేళ్లలో పట్టణమంతా నూతన పైపులైన్ నిర్మాణం పూర్తి చేసి ఇంటింటికీ కుళాయి కనెక్షన్ ఇవ్వడం ద్వారా తాగునీటి కష్టాలు తీర్చనున్నట్లు చెప్పారు. వైస్ చైర్మన్లు చుట్టుకుదురు శ్రీనివాసరావు, కరిమికొండ శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఫెర్రీలో 4.71 లక్షల కిలో లీటర్ల సామర్థ్యంతో స్టోరేజ్ వెల్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అక్కడ నుంచి 2.9 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఫిల్టర్ బెడ్ కు 500 ఎంఎం సామర్థ్యం కలిగిన పైపులైన్ నిర్మాణంతో పాటు ఒక్కొక్క ట్యాంకు నాలుగు లక్షల లీటర్ల సామర్థ్యంతో ఐదు వాటర్ ట్యాంకులు నిర్మించనున్నట్లు చెప్పారు. పట్టణంలో 57 కిలోమీటర్ల మేర హెచ్ డీ పైపులైన్ నిర్మాణానికి అంచనాలు రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకం పూర్తయితే వేసవిలో నీటి ఎద్దడిని నివారించవచ్చన్నారు. సమావేశంలో కౌన్సిలర్ చనమోలు నారాయణ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థుల కోసం కూరగాయలు..

-ఆటో ప్రారంభించిన మండలి వెంకట్రామ్.



**మోపిదేవి/అవనిగడ్డ,జూన్ 25 (వార్తాప్రభ) :** మోపిదేవి మండలం కోసూరువారి పాలెం నుంచి గ్రామీణ యువజన వికాస సమితి ఆధ్వర్యంలో హీల్ పారడైజ్ అనాధ ఆశ్రమానికి కూరగాయలు పంపించారు. గ్రామీణ యువజన వికాస సమితి తరపున కూటమి నాయకులు సనకా ప్రశాంత్, యక్కటి రామాంజనేయులు, పంచకర్ల నరేంద్ర, బొందలపాటి ప్రసాద్ రూ.25వేలు విలువైన పదకొండు రకాల కూరగాయలను ఆగిరిపల్లి మండలం తోటపల్లిలోని హీల్ పారడైజ్ అనాధ ఆశ్రమానికి పంపించారు. నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్ కూరగాయల ఆటోను ప్రారంభించారు. కూరగాయల ఉత్పత్తిలో విశిష్ట స్థానం కలిగిన కోసూరువారిపాలెం రైతులు, కూటమి నాయకులు హీల్ పారడైజ్ ఆశ్రమంలో చదువుకునే అనాధ పిల్లలకు తమవంతుగా క్రమం తప్పకుండా సహాయం చేస్తుండటం ముదావహం అన్నారు. ఈకార్యక్రమంలో పలువురు కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి పెద్ది రెడ్డి రామచంద్ర రెడ్డి నీ కలుసుకున్న బత్తుల రామారావు



**పెనుగంచిప్రోలు,జూన్ 25 (వార్తాప్రభ) :** అమరావతి లోని తాడేపల్లి లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలు గౌరవనీయులు మాజీ గనులు మరియు భూగర్భ గనుల శాఖ మంత్రి వర్యులు డా: పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ని వారి నివాసంలో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మరియు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు, ఈ సందర్భంగా పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రామారావు ని రాష్ట్రంలో పార్టీ బీసీ సెల్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు, రాబోవు కాలం లో వై ఎస్ జగన్ మోహన్ రెడ్డిని ముఖ్య మంత్రి నీ చేసే విధంగా ప్రజల ల్లో ఉండి ప్రజా సమస్యలు పై పని చేస్తూ అందరూ కలిసి పనిచేయాలని సూచించారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే డెమొక్రటిక్ పి ఆర్ టి యు లక్ష్యం




**జి.కొండూరు,జూన్ 25 (వార్తాప్రభ) :** ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యంగా డెమొక్రటిక్ పి ఆర్ టి యు పనిచేస్తుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ డి.శ్రీను అన్నారు.మండలంలోని కోదూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టెన్త్ విద్యార్థులు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించిన సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయులను డెమొక్రటిక్ పిఆర్టియు సేవాదళ్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి డెమొక్రటిక్ పిఆర్టియు కృషి చేస్తుందని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని అన్నారు.జిల్లాలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించి సత్కరించారు.విద్యావేత్త కొల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్టియు ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు డా. పి నాగరాజు కార్యదర్శి కె.సుందరావు, ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమార్,పూర్వపు ప్రధానోపాధ్యాయురాలు పి.వరమాలిని శోభనాచలం, దుర్గారావు, ఆర్.దేవిద్రాజు, వి. విద్యాసాగర్ పి.సురేంద్రబాబు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్నూరు కాపు సంఘం నాయకులు




**కుత్బుల్లాపూర్,జూన్ 25 (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద మున్నూరు కాపు సంఘం రాష్ట్ర నూతన కార్యవర్గ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మున్నూరు కాపు సంఘం రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికైన నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బోరుబావి సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి కుంట సిద్ధిరాములు, జంగిటి రవి, మీడియా సెక్రెటరీ - సాయిని శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పందిరి యాదగిరి, రాష్ట్ర కార్యదర్శి అప్పాల శేఖర్, రాష్ట్ర కమిటీ మెంబర్ సీహెచ్. శ్రీనివాస్, ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు నాగరాజు, గ్రామ ప్రెసిడెంట్ మంత్రి రఘు, గ్రామ కమిటీ సభ్యులు హనుమంతు జనార్ధన్, గ్రామ ప్రధాన కార్యదర్శి చర్మ శ్రీకాంత్, షాపూర్ ప్రధాన కార్యదర్శి బాలరాజు, సూరారం డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, నాయకులు చంద్రగిరి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుగంచిప్రోలు గ్రామానికి త్రాగునీటి సమస్య లేకుండా చేస్తాం - ఎమ్మెల్యే శ్రీ రాం రాజగోపాల్



**పెనుగంచిప్రోలు,జూన్ 25 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో డిసెంబర్ నుండి తుఫాను కాలనీ, మోడల్ కాలనీ, ఆర్యవైశ్య కాలనీ ప్రజలకు తీరనున్న మంచినీటి సమస్య అన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య.అన్నారు. పెనుగంచిప్రోలు లో జలజీవన్ మిషన్ పైపులైన్ పనులను బుధవారం పరిశీలించిన ఎమ్మెల్యే రాజగోపాల్ తాతయ్య, జలజీవన్ మిషన్ ద్వారా పెనుగంచిప్రోలు గ్రామానికి మంచినీటి సమస్య తీర్చుటకు రెండు కోట్ల పద్దెనిమిది లక్షలు మంజూరైనవి అన్ని ఎమ్మెల్యే తాతయ్య తెలిపారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 : 50 నిధులు కేటాయించవలసి ఉండగా గత ప్రభుత్వం తన వాటా కింద 50 శాతం నిధులు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తన వాటా నిధులు చెల్లించడంతో జల జీవన మిషన్ పనులు ప్రారంభమైనవి.డిసెంబర్ నెలలో ఈ పనులు పూర్తిచేసుకుని ప్రతి ఇంటికి రక్షిత త్రాగునీటి కుళాయిని అందించడం జరుగుతుంది అన్ని తెలిపారు, మాటకు కట్టుబడ్డ ప్రభుత్వం రాష్ట్రంలో కొనసాగుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ నాంచారయ్య ,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతల వెంకట సీతారామయ్య, మాజీ డిసి చైర్మన్ వేగినేటి గోపాల కృష్ణమూర్తి,మాజీ జెడ్పిటిసి గజ్జి కృష్ణమూర్తి,మాజీ దేవస్థానం చైర్మన్ కర్ల వెంకటనారాయణ,మాజీ సర్పంచ్ జిల్లేపల్లి సుధీర్ బాబు, కర్ల నాగేశ్వరరావు, నల్లపునేని తిరుపతిరావు,చుంచు రమేష్ బాబు,నల్లపనేని కొండ, కాకాని బ్రహ్మం, గింజుపల్లి గోపి, మాదినేని విక్రం,మాదినేని వెంకట్రావు,మాదినేని శివ ,కంభం చిరంజీవి, పెనుగొండ గోపాలరావు, చింతల, పాండవులు, దొడ్ల,వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా పోస్టర్ ను రిలీజ్ చేసిన ఎమ్మెల్యే తాతయ్య



**జగ్గయ్యపేట,జూన్ 25 (వార్తాప్రభ) :** పట్టణంలోని శ్రీరాం అమ్మాణి కాలేజీ లో ఈ నెల (జూన్) 28న పది ప్రముఖ కంపెనీలతో జాబ్ మేళా చేయడం జరుగుతుంది. ఈ జాబ్ మేళాకి సంబంధించిన పోస్టర్ ను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య నివాసంలో వారి చేతుల మీదిగా రిలీజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగాపురం నరసింహారావు, పెనుగొండ రాజీవ్, రాజు, తులసి తదితరులు పాల్గొన్నారు.

# మాకు జీతాలు ఇవ్వండి - పారిశుద్ధ కార్మికులు

**జగ్గయ్యపేట,జూన్ 25 (వార్తాప్రభ) :** మండలం చిల్లకల్లు గ్రామంలోని పారిశుద్ధ కార్మికులకు గత పది నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని బుధవారం రోజున పారిశుధ్య కార్మికులు తెలిపారు. మొత్తం గ్రామానికి 15 మందే ఉన్నారని, వారిలో కొందరు రావట్లేదని, గ్రామంలో చెత్త పేరుకు పోతుందని కాలువలు నిండుతున్నాయని, అందరి పని తామే చేయవలసి వస్తుందని, కష్టంగా ఉందని తెలిపారు. అద్దె ఇళ్లలో ఉంటున్నామని, తీసుకున్న అప్పు తీరక, ప్రస్తుతానికి అప్పు ఇచ్చేవారు లేక, ఏ దుకాణమునకు వెళ్లిన సరుకులు సైతం ఇవ్వట్లేదని, అన్ని విధాలుగా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. త్వరలో ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య కలుస్తామని తెలిపారు.

# కేసుల సత్వర పరిష్కారానికి రాజీ మార్గం రాజ మార్గం: ఆగిరిపల్లి ఎస్ ఐ.




**ఆగిరిపల్లి, జూన్ 25 (వార్తాప్రభ) :** ఆగిరిపల్లి స్టేషన్ పరిధిలోని కాంపౌండబుల్ క్రిమినల్ కేసులు, కుటుంబ తగాదాలు, భూతగాదాలు, మోటార్ బైక్ యాక్సిడెంట్, చిట్ ఫండ్ వంటి కేసులు మరియు ఇతర కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమయ్యేలా చేయవచ్చని ఎస్.ఐ. శుభ శేఖర్ సూచించారు. వివిధ సందర్భలలో పరస్పరం కేసులు పెట్టు కున్న ఇరు వర్గాల వారు సంవత్సరాల తరబడి కోర్టుల చుట్టూ తిరుగు తూ వారి ధనం మరియు సమయాన్ని వృథా అవ్వకుండా పరస్పర అంగీకారంతో రాజీ చేసుకునే అవకాశం జాతీయ లోక్ అదాలత్ ద్వారా కల్పించ బడి ఉందని, కావున కక్షి దారులు ఈ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొవాలని ఎస్ఐ శుభశేఖర్ తెలియ చేశారు.